VISALAANDHRA, VIJAYAWADA-4. Phone 376 * * * Regd No. H- 203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 73] విజయవాడ * 27-5-1964 బుధవారం [4 పేజీలు 7 న.పై.



మా స్టాకిస్టులుగా వుండుటకు మీకిష్టమేనా :

లావోస్ తటస్థ్యరక్షణకు 14 రాజ్యాల సమావేశం

భద్రతాసంఘ సమావేశంలో కాంబోడియా ప్రతిపాదనకు ఫ్రాన్స్ తోడ్పాటు

జార్ప్ మైదానంపై అమెరికా విమానాల గస్తీ కొనసాగింపు

వాషింగ్టన్, మే 25

లావోస్‌లో జార్ప్ మైదానంలోని పాథెట్ లావో స్థావరాలపై తమ విమానాల గస్తీ కొనసాగుతూనే ఉన్నదని అమెరికా విదేశాంగ శాఖాధికారి నేడు పత్రికలవారితో చెప్పారు. ఈ గస్తీవల్ల సేకరించిన భోగట్టాను నిరంతరము పరిశీలిస్తున్నారని కూడా తెలిపారు.

యుద్ధ విరమణ అమలుతరగా అపలు జరిగి పాథెట్‌లావో సేనలు ఇటీవల స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలను ఖాళీ చేస్తేనేగాని తిరిగి జెనీవా సమావేశం జరపడంవల్ల ప్రయోజనం చేకూరి పొవన్నపొమా చేసిన ప్రకటనపు తాము పూర్తిగా బలపరుస్తున్నామనికూడా ఈ అధికారి అన్నారు.

పాథెట్ లావో నాయకుని నిరసన

హాంకాంగ్, మే 26

వియాంగ్‌చాన్ స్వాధీనంలో ఉన్న ప్రాంతాలపై అమెరికా జెట్‌విమానాలు ఎగరటానికి ప్రిన్సు పొవన్నపొమా ఒడంబడిక చేసుకున్నందుకు పాథెట్‌లావో నాయకుడు ప్రిన్సు పొవానోవాంగ్ తన తీవ్రనిరసనను తెలియజేసినట్లు నేడిచ్చటకు అందిన జనచైనా వార్తాసంస్థ వార్తలుబట్టి తెలుస్తోంది.

ఈ విషయాన్ని లావోస్ రేడియో పాథెట్ లావో ప్రసారం చేసినట్లు ఆ వార్తా సంస్థ తెలియజేసింది.

ఐక్యజాతీయ మంత్రివర్గాన్ని బలపరచాలి

ఇజ్వెస్తియా ప్రకటన

మాస్కో, మే 26

జెనీవాలో తిరిగి జరగాలని తాము నూచిస్తున్న 14 దేశాల సమావేశాన్ని లోగడ జెనీవా సమావేశ నిర్ణయాల ననుసరించి పొవన్న పొమా నాయకత్వంకింద ఏర్పడిన ఐక్య జాతీయ మంత్రివర్గాన్ని బలపరిచేందుకు ఉపయోగించాలని సోవియట్ నేడు తెలిపింది.

సమావేశం లక్ష్యాన్ని వివరిస్తూ సోవియట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' నేడొక వ్యాసాన్ని ప్రచురించింది.

స్వతంత్ర, తటస్థలావోస్ శాంతియుత అభివృద్ధికొరకు ఈ మిశ్రమ మంత్రివర్గం మామూలు కార్యకలాపాలను పాఫీగా సాగాలనే లక్ష్యంతో పాథెట్‌లావోతో సంప్రతింపులకై పొవన్నపొమా చేస్తూన్న ప్రయత్నాలను బలపరచాలని 'ఇజ్వెస్తియా' రాసింది. లావోస్ సమస్యపై 1962 లో జెనీవాలో సమావేశమైన 14 దేశాలూ తిరిగి జెనీవాలో వచ్చే మాసం సమావేశం కావాలని ప్రతిపాదించడంలో సోవియట్ లక్ష్యం కూడా ఇదే అని తెలిపింది.

"ప్రస్తుత పరిస్థితిలో మరొకమార్గం లేదు; మరొకమార్గం ఉండజాలదు," అని ఈ పత్రిక తెలిపింది.

లావోస్‌లో ప్రస్తుత విషమ పరిస్థితి ఏర్పడేందుకు బాధ్యత అమెరికాదే అని 'ఇజ్వెస్తియా' విమర్శించింది.

"దక్షిణ వియత్నాంలో అప్రతిష్ట పాలయిన తన విధానాన్ని లావోస్‌కికూడా విస్తరించని తేయడం అంటే, దురాక్రమణను విస్తరింప తిరిగి జరపడానికి విజ్ఞప్తి చేసేందుకు ఆయన నిరాకరించారు. అలాంటి మహాసభను తిరిగి జరపడంవల్ల ఏ మాత్రం ప్రయోజనం కలగదని సభ్యులలో అనేకమంది ఆ సభలో పాల్గొనడానికి నిరాకరిస్తారని అన్నారు.

1954 జెనీవా మహాసభకు బ్రిటిష్ ప్రతినిధి సహాధ్యక్షుడన్న విషయం పాఠకులు లెరిగిందే.

దక్షిణవియత్నాంలో పాసుఘాతినిప్రకటిస్తూ దానికి బ్రిటన్ సడ్డతు నివ్వలేదని, దక్షిణ వియత్నాంపై "బయటినుంచి విస్తున్నదురాక్రమణ" విషయంలో ఎలాంటి సందేహం లేదని సర్ పాట్రిక్ డీన్ అన్నారు. దక్షిణ వియత్నామ్, తన స్నేహితులనుంచి సహాయం కోరే హక్కును ఆయన సంప్రతిగానమోదించారు.

ఇండో-చైనాలో శాంతి ఎరిరక్షణకు బలాన ప్రోత్సాహం ఇవ్వవలసిన అమెరికా ప్రతినిధి స్టీవెన్‌సన్ చేసిన సూచనలు, సమర్థవంతమైన పరిష్కారానికి అభినందనగా ఉన్నాయని ఆయన అన్నారు.

దక్షిణ వియత్నాం ప్రత్యేక ప్రతినిధి యూ వాన్ మాన్ మాట్లాడుతూ, ఆనిర్దిష్టంగా ఉన్న పరిహద్దులలను క్రమంగా నిర్ణయించేందుకు, పరిహద్దులో సమర్థ వంతమైన అజమాయిషీ విధానాన్ని ఏర్పాటు చేసేందుకు నిపుణుల కమిషన్‌ను నియమించాలని ప్రతిపాదించారు.

అమెరికా ప్రతినిధి థార్లెస్ మోర్ఫ్, కాంబోడియా దక్షిణ వియత్నాం పరిహద్దులో బలాన తరవున ఒకయంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలన్న తమ ప్రతిపాదనను పునరుద్ఘాటించారు. కాంబోడియా ఇందుకు అంగీకరిస్తుందని ఆశిస్తున్నామన్నారు.

అమెరికా ప్రతినిధి మాట్లాడినపిమ్మట సమావేశం రేపటికి వాయిదా పడింది.

అమెరికా బ్రిటన్‌ల వ్యతిరేకత

బ్రాస న్యూయార్క్, మే 25

ఇండో చైనాకు సంబంధించిన సరిహద్దు సమస్యలను ప్రస్తుత అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ పరిష్కారానికే విడిచిపెట్టాలని, కాంబోడియా తాటస్థ్యాన్ని గ్యారంటీచేయడానికి జెనీవా రాజ్యాల మహాసభను తిరిగి జరపాలని ఫ్రాన్స్ నేడు భద్రతాసంఘంలో చెప్పింది.

అమెరికా, బ్రిటన్‌లతో తీవ్రంగా విభేదిస్తూ ఫ్రాన్స్, కాంబోడియా ప్రతిపాదనను బలపరచింది.

ఇండో చైనా సంక్షోభ పరిస్థితిపై చర్చను తిరిగి కొనసాగించడానికి భద్రతాసంఘం నేడక్కడ సమావేశమయింది.

తటస్థ కాంబోడియా తాటస్థ్యాన్ని గ్యారంటీ చేయడానికి జెనీవా రాజ్యాల మహాసభను తిరిగి జరపడానికి, భద్రతాసంఘం చొరవతీసుకోవాలని కాంబోడియా గత వారం భద్రతాసంఘ సమావేశంలో ప్రతిపాదించింది.

కాంబోడియా విదేశాంగ మంత్రి హుయట్ సంబాత్ భద్రతా సంఘంలో మొట్ట మొదట నారిగా ప్రసంగిస్తూ, అమెరికా, దక్షిణ వియత్నాంలు దురాక్రమణ జరిపాయని మళ్ళీ విమర్శించారు.

'సైగాన్ ప్రతినిధి' పూవాన్ మాన్ తీసుకొన్న వైఖరిని విమర్శిస్తూ, ఉభయ దేశాలకు చెందిన సంకీర్ణ కమిషన్ విధానాలను జరిపి, సరిహద్దును అజమాయిషీ చేయాలన్న ప్రతిపాదన మామృతో వీరులకు అవమానం చేసినట్లేనని చెప్పారు. కాంబోడియా సిద్ధాంతచేసిన సంఘటనలతో బాయ్కాట్‌తో స్పష్టంగా నిర్ధారింపబడినదని ఆయన అన్నారు.

దక్షిణవియత్నాం ప్రతినిధి తమ ప్రభుత్వంపై చేసిన నిందాపూర్వకమైన ఆరోపణలను నిరాకరించారు.

కాంబోడియా-దక్షిణ వియత్నాంల మధ్య సరిహద్దు విషయంలో ఎలాంటి లోపం లేదని, చాంట్రియాపద్ద జరిగిన సంఘటనకు దక్షిణ వియత్నాం క్షమాపణచెప్పుకున్నదని, అమెరికా దక్షిణ వియత్నాంబదు రాక్రమణకు గురి అయిన ఇతర ప్రదేశాల విషయంలో కూడా సరిహద్దు విస్పష్టంగా నిర్ణయింపబడి ఉన్నదని కాంబోడియా ప్రతినిధి పేర్కొన్నారు.

ఫ్రెంచి ప్రతినిధి రోజర్ సైడెన్ బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ మాట్లాడిన అనంతరం మాట్లాడుతూ, ఇండో-చైనాలో శాంతిని నిలబెట్టడానికి జెనీవాలో 14 రాజ్యాల కొత్త మహాసభను ఎలాంటి ఆగుబాటులేకుండా జరపాలని, కాంబోడియా భౌగోళిక సమగ్రతనూ, తాటస్థ్యాన్నీ ఇదిఒక్కటి మాత్రమే సమర్థవంతంగా గ్యారంటీ చేయగలదని ఆయన అన్నారు.

అంతకుముందు బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ మాట్లాడుతూ, ఇండో చైనాలో శాంతి నెలకొల్పే విషయంలో బలాన ప్రోత్సాహం కలిగించుకోవాలని అమెరికా చేసిన సూచనను సమర్థించారు అయితే ఈ ప్రాంతంలోని సమస్యలపై 14 రాజ్యాలమహాసభను తిరిగి జరపడమూ, అగ్నియాసియాలో రాజకీయ ఉద్రిక్తతను తీవ్రం చేయడమూ ప్రమాదకరమైన యుద్ధవేదికలను ఏర్పరచడమూ అన్న మాటే.

దక్షిణ వియత్నామ్‌లో అమెరికా దురాక్రమణవల్ల ఏర్పడిన పరిస్థితే, దక్షిణ వియత్నాంలో మితవాదులు ఏప్రిల్19 న సైనిక తిరుగుబాటుజరిపేందుకుఅవకాశంకలిగించింది") 'ఇజ్వెస్తియా' తెలిపింది.

లిమా మృతులసంఖ్య 623 కు పెరుగుదల

లిమా, మే 25

దక్షిణ అమెరికాలోని పెరూ రాజధాని లిమా నగరంలో నిన్న ఒక ఫుట్‌బాల్ పందెం సందర్భంలో జరిగిన పోలీసు కాల్పులవాయు ప్రయోగం, దాని ఎలితంగా జరిగిన తొక్కిసలాటలో దనిపోయిన వారి సంఖ్య 623 అని ధ్రువపరిచారని పెరూ ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ స్టేవియర్ అరియాస్ నేడు తెలిపారు 350 మంది చనిపోయారని మొదట పోలీసులు ప్రకటించారు.

ఈ దుస్సంఘటన దృష్ట్యా లిమా నగరాన్ని "ఉపద్రవం సంభవించిన ప్రాంతంగా" ఆరోగ్య మంత్రి ప్రకటించారు. దేశమంతటా ఒక వారం రోజులు సంతాపం ప్రకటించవలసిందిగా ప్రభుత్వం ప్రకటించింది.

సుమారు ఒక వెయ్యిమంది గాయపడ్డారు వీరిలో ప్రమాదకరంగా గాయపడిన ఒక ఇరవై మంది ప్రాణాలు నిలబెట్టడానికి వైద్యులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

మరునాడుకూడా అల్లర్లు

నిన్నటి ఘటనలకు కునిసులయిన ప్రజలు పదిహేను వందలకు పైగా నేడు స్టేడియంలో బారబడి అక్కడ భోజన, పానాలలను ధ్వంసం చేశారు. స్టేడియమ్ కార్యాలయంపైన కూడా దాడి చేశారు.

నగరంలోని మార్కెట్ ప్రాంతంలోకూడా నేడు అల్లర్లు జరిగాయి. నిన్న మార్కెట్ భవనాలనుకూడా తగులబెట్టడంతో దుకాణదారులు నేడు వీధుల్లో అంగళ్లు పెట్టుకున్నారు.

జైలుకిక్ అనుభవిస్తూన్న బాల ప్రమాదకారులయిన 21 మంది దుండగులు నిన్నటి అల్లర్ల సందర్భంలో జైలునుంచి తప్పించుకున్నారని వార్తలు వెలువడడంతో నగర వాసులు భీతావహులై ఉన్నారు

పోలీసులు చిన్నరకం మరణపాకులు ధరించి నగరంలోని కీలకస్థానాల్లో కాపలా ఉన్నారు.

'అధికధరలకు అమ్మేవారేగాక కొనేవారుకూడా శిక్షార్హులు'

కొన్ని వాడకం సరకుల విషయమై బెంగాల్ ప్రభుత్వ ఆర్డినెన్సు

కలకత్తా, మే 25

ప్రభుత్వం యింతకుముందు పేర్కొన్న కొన్ని వాడకం సరకులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి కొనడాన్ని అరికట్టే ఉద్దేశంతో ఎక్కువ బెంగాల్ ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును ప్రవేశపెట్టడానికి నిర్ణయించింది.

'అధికలాభాల చట్టాన్ని, సవరించే దృష్టితోనే ఈ ఆర్డినెన్సును ప్రవేశపెడుతున్నారు

ఇంతవరకు నిర్ణయించబడిన నాలుగు ఆహార పదార్థాలకు (ధాన్యం, పంచదార, చేనలు, గోధుమపిండి, గోధుమకొచేసిన సరకులు) ఇప్పుడు బియ్యాన్నికూడా కలిపారు.

ఇప్పటికే బియ్యాన్ని హెచ్చుధరేలకు అమ్మేవారేగాక కొనేవారుకూడా శిక్షలకుగురవుతారు.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడు పత్రికలవారికి తెలియచేస్తూ లాభాలు ఆపేక్షించి అమ్మేవారు హెచ్చు ధరలకు అమ్ముతూవుంటే అందుకు కొనేవారు సహాయపడుతున్నారన్నారు. అందువల్లనే హెచ్చుధరలకు బియ్యాన్ని, తదితర వాడకం సరకులను కొనడాన్ని అరికట్టేందుకు ఈ ఆర్డినెన్సును ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ చర్యయొక్క ఫలితం ఎలా వుంటుందో చూసి తరువాత తీసుకోవలసిన చర్యలను గురించి ప్రభుత్వం ఆలోచించుతుంది.

బియ్యం వ్యాపారంతో సంబంధంగల కొంత మందిని అరెస్టు చేయడంతో కొన్ని ప్రాంతాల్లో బియ్యం ధరలు తగ్గిందని శ్రీ పి. సి. సేన్ చెప్పారు. రైసు మిల్లులకు తమ ధాన్యం యిస్తామని ఉత్పత్తిదారులు ముందుకొస్తున్నారు. అయితే, మార్కెట్టులో బియ్యం లభించక కొంతమంది యిబ్బందిపడుతున్నారని కూడా ఆయనన్నారు.

బొకారో;

వచ్చేనెల సోవియట్ నిపుణుల రాక

రాంచీ (బీహారు) మే 25

బొకారో ఉక్కు కర్మాగారం నిర్మాణ విషయంలో సంప్రతింపులకు తుదిరూపం యిచ్చేందుకు సోవియట్ ఉక్కు ప్రవీణుల బృందం జూన్ మూడవవారంలో భారతదేశం వస్తోందని ఇక్కడ తెలియవచ్చింది.

కర్మాగార నిర్మాణస్థలాన్ని పరిశీలించడానికి ఈ బృందం బొకారోను కూడా సందర్శిస్తుంది.

భారతీయ ఇంజనీర్లు సమర్పించిన పిపుల మైన నివేదికను ఈ బృందం ఇదివరకే సమగ్రంగా పరిశీలించింది.

బొకారో కర్మాగార నిర్మాణాన్ని దశల వారిగా చేపడతారని భావించబడుతూ వుంది. ప్రథమదశలో ఈ కర్మాగారం 15 లక్షల టన్నుల ఉత్పత్తిశక్తి కలిగి 120 లక్షల టన్నులవరకూ పెంచడానికివీలుగా కూడా వుంటుంది. ఈ నిర్మాణానికి అవసరమైన యంత్రసామగ్రిని అవసరమైన ఏర్పాట్లు పూర్తికాగానే ఇక్కడకు చేరవేస్తారు. బొకారో కర్మాగారానికి స్వదేశీ యంత్ర సామగ్రిని సమకూర్చేటి దృష్ట్యా ఈ కర్మాగార నిర్మాణం సాగే సందర్భంలోనే భారీ యింజనీరింగ్ కార్పొరేషన్ ఉత్పత్తులను కూడా ప్రారంభించి త్వరితం చేస్తారనికూడా తెలియవచ్చింది.

మలేషియాసమస్యా పరిష్కారంపట్ల ఫిలిప్పీన్స్ ఆశాభావం

మనిలా, మే 25

వచ్చే మాసం జరుగనున్న ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పీన్స్ దేశాల శిఖరాగ్ర సమావేశంలో మలేషియా సమస్యా పరిష్కారం సాధ్యం కాగలదన్న ఆశాభావాన్ని ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మకాపాగల్ నేడు పత్రికలవారికి తెలిపారు.

చైనా ప్రమాదాన్నెదుర్కోడానికి కనీస రక్షణ కార్యక్రమం

లాస్ ఏంజిల్స్ సభలో భారత రక్షణ శాఖామంత్రి శ్రీ చావన్ ప్రసంగం

లాస్‌ఏంజిల్స్ మే 25

ప్రస్తుతం చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి కావలసిన కనీసరక్షణ కార్యక్రమాన్నే భారత దేశం నిర్ణయించుకుంటున్నదని భారత రక్షణశాఖామంత్రి శ్రీ వై. బి. చావన్ నేడిక్కడ అన్నారు.

లాస్ ఏంజిల్స్ ప్రపంచ వ్యవహారాల సమితి ఎదుట మాట్లాడుతూ భారత దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపరచే విధంగా తన రక్షణ కార్యక్రమాన్ని తలపెట్టలేదని ఆయన అన్నారు భారతదేశాన్ని సైనికీకరణ చేయాలనే ఉద్దేశ్యం తమకు లేదని అన్నారు

"మేము శాంత్యభిలాషులం. యుద్ధం పొడుగు వారితో శాంతి యతంగా జీవించాలని కోరుతాం

అయితే అదేసమయంలో మా దేశ సరిహద్దుల ప్రజల భద్రతను కాపాడుకొనవలసి వుంది లేని పక్షంలో దేశార్థికాభివృద్ధి ప్రణాళికలను అమలు జరపడం సాధ్యం కాదు అని అన్నారు.

మేము ఎంతో ప్రియమైనవిగా ఎంచే మా ప్రజాస్వామిక సంస్థలు, ప్రజాస్వామిక విధానాలు ప్రమాదంలో ఉన్నాయి అందుచేత మా దేశ రక్షణ కార్యక్రమానికి మీరు మీ సహాయాన్ని కొనసాగించుతారని ఆశిస్తున్నాము

చైనా దుర్మార్గణ మా ఆంతరంగిక స్థితికే కాక మా విదేశాంగ విధానానికి కూడా ఒక సవాలుగాఎంచుతున్నాము, చైనాప్రభుత్వం అవలంబించే విధానాలకు భారతదేశం తన ప్రజాస్వామిక ప్రజాతికివ్యాపార ఆర్థిక సాంఘికాభివృద్ధికి అనుసరించుతున్న విధానాలు ఒక సవాలు అని మేము భావించుతున్నాము.

దీనిని గమనించడం వలననే మేము చైనా దురాక్రమణక్రింద ఉన్నప్పుడుకూడా ఆర్థికాభివృద్ధి ఆగరాదని నిర్ణయం చుకున్నాం. అయితే కొన్నిరంగాలలో అభివృద్ధి వేగాన్ని హెచ్చించవలసి ఉంది. ప్రజల జీవన ప్రమాణాలను కుంటుపరచే విధానాన్ని మేము అంగీకరించలేం

చైనాదాడి దీర్ఘకాల స్వభావం కల్గినదట్టిది. దేశంలో పారిశ్రామికాభివృద్ధి బహుముఖంగా జరిగితే తప్ప ఈ దురాక్రమణ ప్రమాదాన్నెదుర్కొనడానికి భారతదేశం శక్తివంతం కాజాలదు.

ఇందువలన దేశ రక్షణకు తగినన్ని వనరులను సేకరించవలసి ఉంది. 1960-61 లో ప్రభుత్వ బడ్జెట్‌లో 17 శాతం రక్షణ వ్యయం ఉండేది. ఇప్పుడు 24 శాతానికి హెచ్చించి ఈ అదనపు భారాన్నివహించడానికి అదనంగా త్యాగాలు చేయవలసి వచ్చింది.

దీర్ఘ కాల దృష్టితో చూసినప్పుడు భారతదేశ రక్షణకు భారతదేశమే నిరంతరం కృషిచేయాలని మేము గ్రహించాం.

కేవలం ఒక్క సైనికశక్తి మాత్రమే దీనిని ఎంచడం సరికాదు.

చైనా దండయాత్ర మాతటస్థ విదేశాంగ విధానాన్ని భగ్నం చేయాలనే ఉద్దేశ్యంతోకూడా జరిగింది. చైనా దండయాత్ర జరిగిన తరువాత కూడా భారతదేశ తటస్థ విదేశాంగ విధానం విఫలం కాలేదన్న విషయం గుర్తించాడు చైనా దాడి జరగడంతోనే 67 దేశాలు భారత

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 26

నేడు విజయవాడలో గరిష్ఠ ఉష్ణోగ్రత 112 డిగ్రీలు ఉన్నది

కాశ్మీర్ ప్రధానితో షంసుద్దీన్ భేటి

శ్రీనగర్, మే 25

కాశ్మీరు మాజీప్రధాని షంసుద్దీన్ ప్రధాని జి ఎం. సాదిక్‌ను నేడు కలుసుకొని పూర్తి రాజకీయ మద్దతు యిస్తానని హామీ యిచ్చినట్లు తెలుస్తోంది.

షంసుద్దీన్‌తోపాటు మాజీ ఆర్థికశాఖామంత్రి దినానాథ్ మహాజన్, పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి కుల్‌బీర్‌సింగ్ కూడా ఉన్నారు.

సాదిక్‌తో జరిపిన రెండు గంటలపాటు సంభాషణలలోనూ, శాసనసభలోనూ, సంపత నిర్మాణంలోనూ పూర్తి లకమత్యాన్ని తీసుకొచ్చే విధానాలను గురించి చర్చించినట్లు తెలుస్తోంది.

నలభైమంది శాసనసభ్యులు రెండు రోజులుగా సమావేశం జరిపి సాదిక్ ప్రభుత్వానికి ఎట్టి చరతులు లేకుండా మద్దతు యివ్వటానికి నిర్ణయించారు.

ప్రాథమికోపాధ్యాయులకు పెన్షన్, గ్రాట్యూటీ

మహారాష్ట్ర విద్యాశాఖా మంత్రి ప్రకటన

పూనా, మే 25

రాష్ట్రంలోని ప్రాథమికోపాధ్యాయులకు క్రమానుగతంగా పెన్షన్, గ్రాట్యూటీ యివ్వటానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు మహారాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ ఎం. డి. చౌదరి నేడిచ్చట ప్రకటించారు.

రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య అధ్యర్థనా ఏర్పాటు చేసిన విద్యా మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ చౌదరి పై విషయం చెప్పారు.

వేతనంలో ఎనిమిదింట మూడు వంతులు పెన్షన్‌గానూ, 15 మాసముల జీతం గ్రాట్యూటీగానూ, ఉపాధ్యాయులకు తమ సర్వీసు పూర్తి అయిన తరువాత చెల్లిస్తారనీ, ఇది ఎప్పటి నుండి అమలులోకి వచ్చేది తరువాత ప్రకటిస్తారనీ చెప్పారు.

పాకిస్తాన్ నుండి నాల్గు లక్షలమంది కాందిశీకులు

జాతీయ విముక్తి సాధనకై దీక్షా ప్రకటన

న్యూఢిల్లీ, మే 23

తూర్పు పాకిస్తాన్‌నుండి భారతదేశానికి కాందిశీకులుగా వచ్చినవారి సంఖ్య నాలుగు లక్షలకుమించుతుం దని ఇక్కడికి తెలియవచ్చిన తాజా వార్తలు తెలుపుచున్నాయి.

రోజువారీ వలసవచ్చే వారిసంఖ్య కూడా పెరిగింది గతవారంలో 3,800 నుండి 4,500 వరకూ పెరిగింది.

నిన్నటివరకూ తూర్పుపాకిస్తాన్‌నుండి వలసవచ్చిన వారిసంఖ్య మొత్తం 4,00 813 ఇందులో పశ్చిమబెంగాల్‌కు 2,37,582, అస్సామ్‌కు 1,18,161, త్రిపురకు 50 670 మంది వచ్చినవారున్నారు

కాందిశీకుల పునరావాసంకోసం ఆయా రాష్ట్రాలకిప్పటివరకూ రెండు కోట్ల 43లక్షల రూపాయలను గ్రాంట్లక్రింద, రుణాల క్రింద కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

తూర్పు పాకిస్తాన్ కాందిశీకుల కోసం యిప్పటివరకూ వివిధ రాష్ట్రాలలో 66 శిబిరాలను నిర్వహించుచున్నారు. ఒక పక్షంరోజులలో మరో 11శిబిరాలను తెరుస్తారు.

రాష్ట్రాలవారీగా శిబిరాలు ఈ క్రిందివిధంగా తెరవబడినాయి:

అస్సామ్ 12 శిబిరాలు 1800 కుటుంబాలు, దండకారణ్య 21 శిబిరాలు 419 కుటుంబాలు, డిల్లీ 3, రాజస్థాన్ 5 శిబిరాలు 539 కుటుంబాలు మధ్యప్రదేశ్ రెండు శిబిరాలు, 241 కుటుంబాలు ఒరిస్సా మూడు శిబిరాలు 2017 కుటుంబాలు, మహారాష్ట్ర రెండు శిబిరాలు 1310 కుటుంబాలు ఉత్తరప్రదేశ్, ఒకశిబిరం 495 ఎటుంబాలు, త్రిపుర, 30 శిబిరాలు 344 కుటుంబాలు, ఆంధ్ర, మూడు శిబిరాలు 862 ఎటుంబాలు బీహార్ ఒక శిబిరం 888 కుటుంబాలు, ఉత్తరప్రదేశ్ ఒక శిబిరం, 495 కుటుంబాలు; మద్రాసు ఒక శిబిరం 211కుటుంబాలు ఇప్పుడున్నవిగాక త్వరలోనే ఈ క్రింది శిబిరాలు తెరువబడతాయి.

మధ్యప్రదేశ్ మూడు శిబిరాలు, ఒరిస్సా రెండు శిబిరాలు, మహారాష్ట్ర, ఒకటి యుపి. ఒకటి, మద్రాసు నాలుగు.

గుజరాత్ కూడా మూడు శిబిరాలను తెరచి వెయ్యి కుటుంబాలకు పునరావాసం కల్పించడానికి అంగీకరించింది

కమ్యూనిస్టు శాసన సభ్యుని అరెస్టు

త్రిపుర రాష్ట్రంలో

అగర్తలా, మే 25

త్రిపురలో కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ బుజుకి నేడు గత గురువారంనాడు అమరపూర్‌వద్ద పశ్చిమబెంగాల్ సెక్యూరిటీచట్టం క్రింద అరెస్టు చేయబడ్డారు.

బాంబే హౌరా ఎక్స్‌ప్రెస్ మురిపూర్-రాన్‌మారా స్టేషన్ల మధ్య గూడ్సులండికి గుద్దుకొనటంవలన 12 మందికి గాయాలు తగిలాయి.

ఆఫ్రికా దినోత్సవం

వివిధ నాయకుల సందేశాలు

లండన్, మే 25

ఈనేడు "ఆఫ్రికా దినోత్సవం". నిదుకు ఇదేరోజున అడ్డిస్ అబాబా (ఇథియోపియా)లో జరిగిన ఆఫ్రికా శిఖరాగ్ర సమావేశం "ఆఫ్రికా ఐక్యతా సమితి"ని ఏర్పాటు చేసింది.

దక్షిణాఫ్రికా, దక్షిణరొడీషియా, అంగోలా, మొజాంబిక్ దేశాలలో నేటికీ వలసపీడనకింద మగ్గుచున్న ఆఫ్రికాప్రజల విముక్తిని సాధించాలన్న దీక్షను నేడు స్వతంత్ర ఆఫ్రికా దేశాలన్నీ వ్యక్తం చేశాయి

"తమ ప్రాచీన భూభాగాన్ని విదేశీయుల పీడనసుండి పూర్తిగా విముక్తం చేసుకోడానికి ఆఫ్రికా దేశాల ప్రజలు సాగిస్తూన్న పవిత్ర పోరాటానికి హృదయం పూర్వకఅభినందన"లు అందచేస్తూ సోవియట్ ప్రధానికృశ్చేవ్ స్వతంత్ర ఆఫ్రికాదేశాలన్నిటి ప్రభుత్వాధినాయకులకూ ఈ దేశ సందేశాలు పంపారు.

దక్షిణ రొడీషియాలో బ్రిటన్ నేటికీ తన పెత్తనాన్ని నిలుపుకొంటున్నదనీ, అక్కడ రెండులక్షలమంది శ్వేతజాతి వలసదారులు, భూస్వాములూ, తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోడానికి గట్టి పట్టువలతో ఉన్నారనీ, చాడ్ విదేశాంగమంత్రి పోర్టులామే నగరంలో ఒక సభలో ప్రసంగిస్తూ అన్నారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పరిణామం అది ఆఫ్రికా దేశాల కుటుంబంలో ఒకటి కాకుండా పోయిందనీ, అంగోలా మొజాంబిక్ దేశాలలో పోర్చుగీసువారు మహా దారుణమైన పాలన విధానాన్ని అమలు జరుపుతున్నారనీ ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికాకు అయుధాలు అందకుండా బహిష్కరించాలన్న తీర్మానం సరిగా అమలు జరగక పోడానికి కొన్ని ఆఫ్రికాదేశాలు కారణమని మారి రిపబ్లిక్ అధ్యక్షుడు మోడిబో కైటా, బమాకో నగరంలో ప్రసంగిస్తూ అన్నారు.

దక్షిణాఫ్రికాకు అయుధాలను రవాణా చేస్తున్న నౌకలను, విమానాలనూ, ఈ దేశాలు తమ నౌకాశ్రయాలను, విమానాశ్రయాలను ఉపయోగించుకోనిస్తున్నాయని ఆయన వివరించారు. ఈ అవకాశాలను ఆ దేశాలు పూర్తిగా

(మిగతా 8 వ పేజీలో)

"చైనాసాయంతో కాశ్మీర్ సమస్య పరిష్కార యత్నం కూడదు"

లక్షమంది హాజరైన రావల్పిండి సభలో శ్రీ షేక్ అబ్దుల్లా ప్రసంగం: కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ జరగాలని పునరుద్ఘాటన

రావల్పిండి, మే 26

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి చైనా సహాయం తీసుకోవాలని కొందరు కాశ్మీర్ ముస్లిమ్ సభ నాయకులు చేస్తున్న వాదనలను నిరాకరిస్తూ కాశ్మీర్ సమస్యకు చైనాకు లేదా ఏ యితర దేశానికి ఈ విషయంలోహక్కు ఉండరాదని నేడిక్కడ లక్షమంది హాజరైన ఒక బహిరంగసభలో షేక్ అబ్దుల్లా తెలియ జేశారు.

కాశ్మీర్ భవితవ్యాన్ని, కాశ్మీర్ ప్రజలే నిర్ణయించాలనీ అక్కడ జనవాక్య సేకరణ జరపాలనీ షేక్ అబ్దుల్లా పునరుద్ఘాటించారు.

భారత-పాకిస్తాన్ దేశాలు రెండూ సభ్యత గా ఉండాలంటే కాశ్మీర్ సమస్య పరిష్కారం కావాలన్నారు.

షేక్ అబ్దుల్లా తమ ప్రసంగంలో యింకా ఇలా అన్నారు:

"మాదేశ స్వాతంత్ర్యం ఎక్కువ కష్టం అక్కరలేకుండానే సంపాదించుకున్నాము. ఈ స్వాతంత్ర్యాన్ని బలపరచుకోవడానికి ఎక్కడు దేశమైన భారత దేశంతో స్నేహం ద్వారానే బలపరచుకో వీలవుతుంది.

నేను భారతదేశ నాయకులతో మాట్లాడాను వాళ్ళు పాకిస్తాన్‌తో స్నేహాన్నిగాఉంగా వాంఛిస్తున్నారు.

వారు లోగడ తప్పులుచేసి ఉండవచ్చు. పాకిస్తాన్‌లో స్నేహంకోరని కొన్ని వర్గాలు కూడా ఉండవచ్చు. కాని భారతదేశంలోని అత్యధిక సంఖ్యాక ప్రజలు పాకిస్తాన్‌తో స్నేహంఎంబంధాలు కావాలనే కోరుతున్నారు.

నేను ఉభయదేశాలమధ్య గత 17 సంవత్సరాలుగా ఉండే కక్షత్వం బదులు శాంతి, ప్రేమలను పెంపొందించే లక్ష్యంతో నే దిక్కడకు వచ్చాను.

పాకిస్తాన్ ప్రజలు, నాయకులు, పత్రికలు నాకు తగు విషయంలో తగు సహకారం యిస్తాయని ఆశిస్తాను.

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ విశాలదృక్పథం కలవారని నేను త్రైయిలో ఉండగా చదివిన అయన ఉపన్యాసాల ద్వారా గ్రహించాను.

భారత పాకిస్తాన్ దేశాలు ప్రస్తుతంవలె ఒక దానితో మరొకటి కక్షత్వం సాగిస్తే ఉభయ దేశాలు నాశనం అవుతాయి ఇది ఉభయులకు మంచిపనికాదు ఉభయదేశాలు ఒక దానినొకటి అనుమానించడం మానివేయాలి సన్నిహితం కావాలి అప్పుడే ప్రపంచ రాజకీయాలలో ఈ దేశాలు తమ పాత్రలను సరిగా నిర్వర్తించగల్గుతాయి

తమ తమ స్వాతంత్ర్యాలను బలపరచుకుంటూ చేయుకరిని ఈ దేశాలు ముందుకు సాగాలి అనేకరంగాలలో ఈ రెండు దేశాలు మారిపోయిన పరిస్థితులలో సహాయం కోసం చైనా వైపు చూడటం జరుగుతున్నట్లు తన దృష్టిలోకి వస్తుంది. ఈ విధంగా ఇతరులమీద ఆధారపడటం త

విశాలాంధ్ర

చావన్ యాత్ర

భారత రక్షణమంత్రి చావన్ రక్షణ పరికరాలసంపాదనకై అమెరికాలో పర్యటిస్తున్నాడు. ఈ అవసరాన్ని వినియోగించుకొని, భారత ప్రభుత్వంపై ఒత్తిడితేవాలని అమెరికన్ వర్గాలు తీవ్రప్రయత్నాలు చేస్తున్నాయి.

భారత రక్షణాదనరాలకు గాను ఏటా 60 మిలియన్ డాలర్ల గ్రాంట్లు ఇవ్వటంలోనూ, 50 మిలియన్ డాలర్లు అప్పులహామీలోనూ అవసరమైతే కోటులూ చావన్ ఒక పర్సెంట్ అమెరికాను సమర్పించాడు.

అంత మొత్తం అనవసరమని 50 మిలియన్ డాలర్లుచాలునని అమెరికా వాదన.

భారత రక్షణకు యఫ్. 104 సూపర్ సోనిక్ విమానాలుఅవసరమని వాదిని సమ్మతి చేయమని భారత ప్రభుత్వం కోరుతున్నది. అవి ఇస్తే పాకిస్తాన్‌కు ఆగ్రహం వస్తుందని, తిరిగి వాటినివ్వనీలేదని అమెరికా అభ్యంతర పెడుతున్నది.

సహాయంఎంతఉండాలి?ఏరూపంలో ఉండాలి అనే అంశంకంటే, ఈ సహాయానికి ప్రతిఫలంగా భారత దేశం అమెరికా కోరినట్లు ప్రవర్తిస్తుందా లేదా అనేది అమెరికన్ అధికారులనుచేధిస్తున్న అసలుప్రశ్న.

అమెరికా సైనికశాఖ కార్యదర్శి మాక్‌నమారాతో సుదీర్ఘ సంభాషణలతో చావన్ తయారై వెళ్ళారు. తీరా ఆ సంభాషణలు అనుకున్న కాలంకంటె త్వరగా ముగించి చావన్‌పై జరిగే మరోసమావేశంలో పాల్గొనడానికి మాక్‌నమారా వెళ్ళిపోయాడట. భారతదేశానికి సూపర్ సానిక్ విమానాలు అవసరమా లేదా అనే విషయాన్నితాను నిర్ణయించలేనని, అధ్యక్షుడు జాన్సన్ మాత్రమే నిర్ణయింపగలడని మాక్‌నమారా తెలియజేశాడట.

కాని అసలు అంశం అది కానే కాదు. లావోస్, వియత్నాం కాంబోడియాలలో ఏర్పడిన సంక్షోభంలో అమెరికా అవలంబిస్తున్న దురాక్రమణ వైఖరిని భారతప్రభుత్వం సమర్థించాలని అమెరికా షరతు. ఈ షరతును అధికారపూర్వకంగా మాక్‌నమారా వంటివారు విధించినా మానినా అమెరికన్ పత్రికలు రేడియోలు మాత్రం బాహాటంగానే ఆ విషయాన్ని పేర్కొంటున్నాయి.

వాషింగ్టన్ పోస్టుకి పత్రి యాజమాన్యాన నడిచే వాషింగ్టన్ రేడియో సంపాదకీయ వ్యాఖ్యలో యిలా వెలియజేసింది: "దక్షిణ వియత్నాం, లావోస్, ఆగ్నేయాసియా ప్రాంతాలలో అమెరికా చర్యలకు భారతదేశం తోడ్పడితే సూపర్‌సానిక్ విమానాలు ఇచ్చే విషయాన్ని అమెరికా ప్రభుత్వం సుముఖంగా ఆలోచించగలదు."

అపహాస్యకరమైన ఈ షరతులు విధించే అమెరికా ధోరణిని సంతృప్తిపరచటానికాయన్నట్లు చావన్ నేషనల్ ప్రెస్ క్లబ్బువారిచ్చిన విందు సందర్భంలో మాట్లాడుతూ "ఆగ్నేయాసియాలో చైనా విస్తరణను ప్రతిఘటించే అమెరికా యత్నాలను భారతప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదు" అని చావన్ అన్నాడు.

చావన్ ప్రసంగం పూర్తిగా అభ్యంతరకరం. భారతప్రభుత్వ విధానానికి వ్యతిరేకం.

ఆగ్నేయాసియాలో కల్లోలాని కంతాటాలంజరిగేచోటల్లా కీలుబొమ్మ ప్రభుత్వాలకు అమెరికా ఇస్తున్న మద్దతు. ఆ ప్రభుత్వాలను కాపాడే పేరుతో బాహాటంగా సైనికదౌర్యం కల్పించుతూపోవటమూ.

లావోస్‌లో రెండు వారాలక్రితం నేపాన్నహామాన ప్రతిపక్షంగా మితవాద పక్షాలు రుజువుజేసి. తటస్థ మితవాద సంకీర్ణీకరణపేరుతో మితవాద పక్షాల ప్రాబల్యాన్ని ప్రభుత్వంపై పెంపుచేసుకున్నాయి. లావోస్‌లో జరిగి అంతర్యుద్ధం ప్రజ్వరిల్లటానికి కిదే కారణం.

ఆగ్నేయాసియాలో 'చైనా విస్తరణ' అనే మాట తప్పనైనకోట్యానికి సమర్థనగా అమెరికా చెప్పుకొంటున్నవాదన తప్ప మరొకటికాదు.

ఈ వాస్తవం విస్మరించి చావన్ ప్రసంగించటం అనుచితం.

లావోస్ సమస్య పరిష్కారానికి 18 దేశాల జెనీవా సమావేశం తిరిగి జరపాలని ఫ్రాన్సు, సోవియట్ యూనియన్లు చేసిన ప్రతిపాదనను భారతదేశం బలపరుస్తున్నది. ఈ విషయాన్ని ప్రధాని నెహ్రూ తన పత్రికాగోష్ఠిలో వెలియజేశారుకూడా. ఈ ప్రతిపాదనను అమెరికా వ్యతిరేకిస్తున్నది.

ఆర్థిక, సైనిక సహాయం ఏది ఇవ్వమని వచ్చినా ఆ సహాయానికి అనేక అసమంజసరమైన షరతులు విధించటం అమెరికా పద్ధతి. ఈ విషయం బొకారో, వాయిస్ ఆఫ్ అమెరికా - తదితర అనేక సందర్భాలలో వ్యక్తమైంది. ఎప్పటి కప్పుడు ఆ రదుధ హస్తాలనుండి వైట పడటానికి ముందు భారత ప్రభుత్వం ఎంతోకాలం ఉగిసలాడుతూవచ్చింది.

రక్షణ పరికరాల సంపాదనకై చావన్ ప్రస్తుతం జరుపుతున్న యాత్రలో కూడా అమెరికా అవమానకరమైన షరతులను విధిస్తున్నదని స్పష్టం.

ఆగ్నేయాసియానుండి అమెరికా సేనలు నిష్క్రమించినపుడే ఆ ప్రాంతంలో శాంతి సుస్థిరమౌతుంది. తటస్థ విధానాన్ని అనుసరిస్తూ, సౌవన్న ఫౌమా, నరోదమ్ సిహనౌక్ వంటి వారలు దృఢమైన ప్రభుత్వాలనేర్పరచగలరు. అందుకు కృషి చేయటం భారతప్రభుత్వ విధానం.

ఈ విధానాన్నుండి ఏ మాత్రం వైదొలగినా భారత విదేశాంగ విధానం తీవ్రమైన అప్రతిష్ఠపాలౌనుకాగలదు. చావన్ నేషనల్ ప్రెస్ క్లబ్బు ప్రసంగంలో వ్యక్తం చేసిన భావాలు అట్టి ప్రమాదాన్ని సూచిస్తున్నాయి.

భారత దేశం తన రక్షణ శక్తిని తప్పక పెంచుకోవలసిందే. అయితే అందుకు ప్రధానంగా స్వశక్తిమీద, ఆపైన సోవియట్ రష్యాపంటి సోషలిస్టు దేశాల సాయంమీద ఆధారపడాలి. అంతేగాని, భారత ప్రభుత్వ మూలవిధానాలకు భంగకరమైన విధంగా ప్రసంగాలు చేస్తూ అమెరికాపుట్టూ యాత్రలు చేయటం, అవమానకరం, నిరర్థకమూ కూడా.

చైనా నాయకుల వ్యూహంలో భాగంగానే భారతదేశంలో పోటీపార్టీ స్థాపన

శ్రీ కంభంపాటి సత్యనారాయణ

పోటీ కమ్యూనిస్టుపార్టీ స్థాపకులు, వారు చైనా అధికారుల ప్రకారంకాక స్వతంత్రంగానే పత్యామ్నాయ పార్టీని స్థాపించామని చెప్పుకొంటున్నారు.

శ్రీ సుందరయ్య మే 1వ తేదీన విజయవాడ సభలో ఉపన్యసిస్తూ యిలా చెప్పారు:

"చైనా అధికారుల ప్రకారం మే మిక్కడ పనిచేస్తున్నట్లు తప్పుడు ప్రచారాన్ని వారు చేస్తున్నారు. ఇది కమ్యూనిస్టులనబడే వారు చేయవలసిన ప్రచారమేనా?"

(జనశక్తి: 9-5-64)

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన విశేషదల గోష్ఠిలో కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, శ్రీ సుందరయ్య తన గ్రూపు 1962 నవంబరు నుంచే ఒక మురాగా పనిచేస్తున్నదనీ, తాము చైనా అధికారుల సలహాలనుసరించి వ్యవహరించటం లేదనేందుకు యిది తార్కాణమనీ తెలియజేశారు. కాని, ముఖా దర్శలకూ బాహాటమైన చీలికకూ లేదా లేదా అన్న ప్రశ్నకు ఆయన "కోపంతో మౌనం వహించా."

(న్యూఏజ్: 17-5-64)

భారతదేశ పరిస్థితులపైన, భారత ప్రభుత్వ విధానాలపైన చైనా కమ్యూనిస్టుపార్టీ అందనా పూర్తిగా తప్పు అని 1961 డిసెంబరులోనే కి. శే. అజయ్‌ఘోష్ పత్రికా విలేకరులగోష్ఠిలో స్పష్టం చేశారు.

"చైనా పత్రికల్లో వెలువడిన వ్యాఖ్యానాలు చూస్తే, వారి ప్రధాన అంచనా యిందుకు (భారత కమ్యూనిస్టు పార్టీ విధానానికి) భిన్నంగా ఉన్నట్లు బోధపడుతుంది. భారతదేశం యించు మించు సామ్రాజ్య వాదంతో చేరిపోయిందని వారు అభిప్రాయ పడుతున్నట్లున్నారు. ఇది వాస్తవ పరిస్థితులకు పూర్తిగా వ్యతిరేకం. అంతేకాదు. వివేషన జ్ఞానం కూడా యిందులో కనబడ్డంలేదు. అందుచేత, భారత ప్రభుత్వంయొక్క విదేశాంగ విధానంపై మా అభిప్రాయాలతో ఆ వ్యాఖ్యానాలు తీవ్రంగా భేదిస్తున్నాయనేది స్పష్టం."

(శ్రీ. శే. అజయ్‌ఘోష్ 16-12-61)

అజయ్‌ఘోష్ "నెహ్రూ అడుగు జాడల్లో నడుస్తున్నా"డంటూ చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక "పీపుల్స్‌డైలీ" చేసిన వ్యాఖ్యానికి జవాబుగా చెప్పిన మాటలివి.

చైనా నాయకుల అడుగుజాడల్లో

కాని,పోటీపార్టీ స్థాపకులు భారత కమ్యూనిస్టుపార్టీ అంచనాను తిరస్కరించి, చైనా నాయకుల అడుగు జాడల్లో నడుస్తున్నారు. ఇందుకు వారి వ్యాసాలు, ఉపన్యాసాలే తార్కాణం.

భారతదేశంపై చైనా దురాక్రమణ చేసినప్పటినుంచీ పోటీపార్టీ నాయకులు చెడిగ నుంచే చెబుతవే పత్రికల్లోని వ్యాసాలన్నీ రహస్యంగాను, బహిరంగంగాను ప్రచారం చేస్తున్నారు. లని భారత కమ్యూనిస్టుపార్టీ అంచనాను భిన్నమైన దని వారికి తెలుసు. అందుకనే వారిని వ్యక్తిలోకి తెస్తారు. "తామే మార్క్సిస్టు - లెనినిస్టులపని ముద్ర వేసుకొన్న ఎస్. ఎ. డాంగే వంటి వారు నెహ్రూ అడుగుజాడల్లో నడుస్తున్నా" రంటూ 1962 డిసెంబరులో చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రచురించిన వ్యాసాన్ని ఆ పోటీ పార్టీ స్థాపకులు విస్తృతంగా వ్యాప్తిలోకి తెస్తారు. తాము 1962 నవంబరు నుంచీ (భారతదేశంపై చైనా దండయాత్ర జరిపినప్పటినుంచి ప్రత్యేకమురాగా వ్యవహరిస్తూన్నట్లు శ్రీ సుందరయ్య అంగీకరిస్తున్నారు.

1963 మార్చి 9 వ తేదీని "రివిజనిస్టుల ప్రతిదింపం"అనే శీర్షికలో చైనాకమ్యూనిస్టుపార్టీ నాయకులొక వ్యాసాన్నిప్రచురించారు. అందులో వారు భారత కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన్ని "డాంగే మురా" అని నామకరణం చేసి, తమ అంచనాతో ఏకీభవించేవారి పట్ల "గాఢ సానుభూతిని" ప్రకటించారు. పైవ్యాసంలో వారిలా వ్రాశారు:

"డాంగే ముఠా మరొక అడ్డం. ఒక పెట్టు బడిదారీ దేశంలోని కమ్యూనిస్టుపార్టీ రివిజనిజం అనే పందాను చేబట్టి. ఎలా ఆ పార్టీని దిగజార్చి బూర్జువాకు తోకగా, నౌకర్లుగా తయారుచేస్తుందో యిది బయట పెడుతుంది."

"ఈనాడు భారత కమ్యూనిస్టులు (మైనారిటీ ముఠా అనే - అర్థంలో అను), భారత ప్రజలూ చాలా చిక్కు పరిస్థితిలో ఉన్నారు. కమ్యూనిస్టు ఆశయంకోసం భారతశ్రామికవర్గం కోసం, మహోజ్వలమైన విప్లవ సంప్రదాయం గల భారత ప్రజలకోసం ఎడతెగ కుండా పోరాడే భారతీయ కమ్యూనిస్టుల పట్ల మైనారిటీ ముఠా అనే అర్థంలో-అను) చైనా కమ్యూనిస్టు పార్టీ, చైనా ప్రజలు గాఢ సానుభూతినీ, తీవ్ర ఆందోళనను వెలిబుచ్చుతున్నారు."

ఈ "గాఢమైన సానుభూతి" పోటీపార్టీ స్థాపకులను కొండంత రవదంగా ఉపయోగపడింది. అసోర్ట్‌కోనే వారు పోటీ కార్యాలయాలు, పోటీ పత్రికలు, పోటీ కరపత్రాలు, పోటీ సమావేశాల ద్వారా వ్యవహారం సాగిస్తూ వచ్చారు. "డాంగే ముఠా" నెహ్రూ ప్రభుత్వానికి భజన చేస్తోందనీ, పోలీసులకు తమ్ము పట్టించి యిచ్చిందనీ, "వర్గపోరాటు స్థానే వర్గ సామరస్యాన్నీ," "సోషలిస్టానే బూర్జువా సోషలిజాన్నీ" నిలబెట్టి ఉంచుతోందనీ, "భారత ప్రజల విప్లవ ఆశయాన్ని గాలికి వదలివేసిం"దనీ, "సామ్రాజ్యవాదంతో పోరాడే కర్తవ్యాన్ని విస్మరించిం"దనీ, "శ్రామిక వర్గ అంతర్జాతీయతస్థానే బూర్జువా జాతీయ దురహంకారాన్ని నెలకొల్పి"ందనీ, "మార్క్సిజం-లెనినిజంకి ద్రోహంచేసి రివిజనిజం అనే ఊబిలో దిగబడిందనీ"-చైనా నాయకులు గుప్పించిన దూషణ లన్నింటినీ పోటీ పార్టీ స్థాపకులు తమ పత్రికల్లోను, ఉపన్యాసాల్లోను మక్కికి మక్కిగా వల్లిస్తున్నారు.

శ్రీ సుందరయ్య, ఆయన సహచరులు తాము చైనా ఆదేశాల ననుసరించి పని చేయరుం లేదని ఎన్నిశపథాలైనా చేయవచ్చు. కాని, "1962 నవంబరునుంచీ" తామొక ముఠాగా పనిచేస్తున్నామని అంగీకరిస్తున్న, వీరు చైనా నాయకుల "గాఢసానుభూతి" లేకుండా తమ ముఠా కార్యకలాపాలను సాగించనగలిగేవారా? పార్టీలో ముఠాకార్యకలాపాలు సాగించడం, పార్టీనుంచి చీలిపోయి పోటీపార్టీని స్థాపించడం యీ రెండూ చైనా నాయకుల అంతర్జాతీయ విస్తరణవాదంలో భాగాలేనన్న విషయం ఇంగితజ్ఞానంగల వారందరికీ అర్థం కాకమానదు.

పోటీ పార్టీ స్థాపనకు "స్వాగతం"

చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకుల అడుగు జాడల్లోనడిచే ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ డి. ఎన్. ఐదిట్ 1963 డిసెంబరు 29 న ఆకార్తాలో చేసిన ప్రసంగం పోటీపార్టీ స్థాపకులకు మరింత స్థైర్యం యిచ్చింది. ఆ ప్రసంగం పోటీపార్టీ స్థాపనకు "స్వాగతం" యిచ్చింది. ఐదిట్ ఏమిచెప్పారు?

"అక్కడ (భారత దేశంలో-అను.) డాంగే ముఠా యిప్పటికే నెహ్రూగూఢచారులుగా పని చేస్తోంది. ఫలితంగా, భారత కమ్యూనిస్టుపార్టీలో మార్క్సిజం-లెనినిస్టులు స్వేచ్ఛగా హల్లాడలేకున్నారు. ఈ ముఠా అభివృద్ధి నిరోధకమైన నెహ్రూ ప్రభుత్వంతో పరిశ్రమ, భారత కమ్యూనిస్టులను చేటాడుతోంది; అరెస్టు చేయిస్తోంది. జైళ్ళలో కుక్కించుతోంది. ఇటువంటి డాంగే ముఠాను మనం భారత శ్రామికవర్గ సర్వస్వైన్యాధ్యక్షవర్గంగా పేర్కొనగలమా?..."

"పార్టీ పెలుపల లపు భావాలను ప్రచారం చేసుకోడానికీ, గ్రూపులు కట్టడానికి, పార్టీ పత్రికలు ప్రచరించడానికీ, కొత్త పార్టీని స్థాపించడానికీ పార్టీ నుండి బహిష్కరింపబడిన మార్క్సిస్టు - లెనినిస్టులకు పూర్తి హక్కు ఉంది.

"పాత రివిజనిస్టు పార్టీకి యీ గ్రూపులు, పత్రికలు, కొత్తపార్టీలు సరియైన ప్రత్యామ్నాయాలుగా ఉంటే, పాత పార్టీ విస్తరించిన మార్క్సిస్టు - లెనినిస్టు పత్రికను అనిమంగా చేయాలి. ఇదే ప్రస్తుతం యుంది. అన్నిదేశాల్లోను పీటికి చక్కని స్వాగతం యివ్వాలి."

పై మాటల్లో ఐదిట్ బాహాటంగా పోటీపార్టీ స్థాపకులకు తమ మద్దతు ప్రకటించారు. తామెవరి ఆదేశాలూ పాటించటంలేదని చెప్పకనే శ్రీ సుందరయ్య ప్రభృతులు ఆ నాడు ఐదిట్ ప్రసంగాన్నైనందుకు బందీంచలేదు? తమ పత్రికల్లోను, కరపత్రాల్లోను ఎందుకు వ్యాసాలు వ్రాయలేదు? అన్నిదేశాల్లోను "చక్కని స్వాగతం" లభిస్తుందన్న ధీమా ఉంటబట్టే వారలా మౌనం వహించారనంటే తప్పేమీంది?

ఆ తర్వాత, చైనా పార్టీ నాయకులు మరో అడుగు ముందుకు వేసి కమ్యూనిస్టు పార్టీలను చీల్చడం, పోటీ పార్టీలను స్థాపించడం, సిద్ధాంత రీత్యా అవసరమంటూ ఒక సూత్రీకరణే చేశారు. 1964 ఫిబ్రవరి 4 న "సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు యిరోజున అందరికంటే పెద్ద విచ్ఛిన్నకులు" అనే శీర్షికతో "పీపుల్స్ డెయిలీ", "అరుణపతాక" అనే పత్రికలు (పెకింగ్) ఒక వ్యాసం ప్రకటించాయి, అందులో యిలా చెప్పబడింది:

పార్టీలనుచీల్చడంగతితార్కిక సిద్ధాంతమట!

"ఐక్యతా, పోరాటం లేదా చీలికలూ, కొత్తి ప్రాతిపదికపై కొత్త ఐక్యతా - ఇదే నేటి ప్రపంచ కార్మికోద్యమ పురోగతికి సంబంధించిన గతితార్కిక సిద్ధాంతం."

చైనా నాయకులు కనిపెట్టిన యీ "సిద్ధాంతాన్ని" భారత కమ్యూనిస్టుపార్టీకి వర్తింపజేయడం వారికి నిమిషాల్లో పని.

పైవ్యాసంలోనే వారిలా వ్రాశారు.

"డాంగే ముఠా భారత కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన్ని ఉల్లాక్కొంది. భారత దేశపు పెట్టుబడిదార్ల, భూస్వాముల అభీష్టాని కనుగుణంగా పార్టీని నెహ్రూ ప్రభుత్వానికి తాబేదారుగా మార్చివేసింది. ఈ నెహ్రూ ప్రభుత్వం పెట్టుబడిదార్ల, భూస్వాముల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తోంది.

'డాంగే అండ్ కంపెనీ విద్రోహ చర్యలు బట్టబయలయేకొద్దీ, భారత కమ్యూనిస్టుపార్టీలోని సాధారణ సభ్యులు ఆ ముఠాను అంతకంతకు అధికంగా వ్యతిరేకిస్తున్నారు; ప్రతిఘటిస్తున్నారు. భారత కమ్యూనిస్టుపార్టీకి, భారత జాతికి డాంగే అండ్ కంపెనీ ఒక పిడుగు తయారైందని, భారత కమ్యూనిస్టులు అంతకంతకు అధికసంఖ్యలో తెలుసుకొంటున్నారు. ఆ పార్టీయొక్క దేశద్రోహమైన విప్లవ సంప్రదాయాన్ని పునరుద్ధరిచేందుకువారు పోరాడుతున్నారు. వారే భారత కార్మికులకు, భారత ప్రజలకు నిజమైన ప్రతినిధులు."

విజయవాడ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ పార్టీ నాయకత్వం భారత కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన్ని 'ఉల్లాక్కొం"దనీ, ఆ మహాసభ తీర్మానాలను తు, చ, అమలు జరుపుతున్నవారు విచ్ఛిన్నకులనీ, తమ తప్పుడు రాజకీయాలను అమలుజరిపే మైనారిటీముఠాయే భారత ప్రజలకు "నిజమైన ప్రతినిధు"లనీ వ్యాఖ్యానించగల సాహసం చైనా నాయకులకు తప్ప మరెవరికి సాధ్యం?

ఇట్టి "నిజమైన ప్రతినిధులకు" తమ బందంటుంటాయని చైనా నాయకులు దాహాటంగా హామీ యిచ్చారు. పైవ్యాసంలోనే వారిలా తెలియజేశారు:

పోటీ పార్టీలకు ప్రత్యక్ష సహాయం

"చైనా కమ్యూనిస్టుపార్టీ తన వైఖరి నెన్నడూ దాచిపెట్టుకోలేదు. మార్క్సిజం-లెనినిజంకి కట్టుబడియున్న విప్లవ కమ్యూనిస్టుల్ని చేదు బలపరుస్తాం, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో మారు రివిజనిస్టులతో సంబంధాలున్నాయి. అలాంటప్పుడుమార్క్సిస్టు లెనినిస్టులతో సంబంధం పెట్టుకోకూడదు? ఇతర దేశాల్లోవున్న మార్క్సిస్టు - లెనినిస్టులతో మేము సంబంధం పెట్టుకోవడాన్ని విచ్ఛిన్న చర్యగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు వర్ణిస్తున్నారు. కాని, మా అభిప్రాయంలో అది శ్రామికవర్గ అంతర్జాతీయ కర్తవ్యం. ఈ కర్తవ్యాన్ని మేము నిర్వర్తించాలి."

బెల్జియం, ఫ్రెంచ్, ఆస్ట్రేలియా, సింహళం, ఇండియా, ఇటలీ, ఫ్రాన్స్, అమెరికా మొదలయిన దేశాల్లో పార్టీ విచ్ఛిన్నకుల కార్యకలాపాలను కనిపెట్టామనీ, చైనా నాయకులిలా వ్రాశారు:

"వారు విప్లవ మార్క్సిస్టు - లెనినిస్టు సిద్ధాంతాన్ని బలపర్చడం ద్వారా, మార్క్సిస్టు-లెనినిస్టు సూత్రాలు అయుధంగాగల విప్లవ అగ్రగామి పార్టీలను నిర్మించడం ద్వారా సమస్త కార్మికోద్యమానికి ఎనలేని సేవచేస్తున్నారు. యావత్ప్రపంచంలో కమ్యూనిజం విజయానికై పోరాడే వారందరూ వారిని గౌరవించాలి. వారిపట్ల సానుభూతిని ప్రకటించాలి. వారితో సహకరించాలి."

పోటీపార్టీ స్థాపకులకు ఇంతకంటె ప్రత్యక్ష ప్రోత్సాహం, నిర్దిష్ట ఆదేశం ఏదేవూలాలి?

భారత కమ్యూనిస్టుపార్టీని మొట్టమొదటి సారిగా "డాంగే ముఠా" అని ముద్రవేసినది చైనాపార్టీ నాయకులు, ఆదొక రివిజనిస్టు గ్రూపు అనీ, దాన్ని కూలద్రోయాలనీ మొదట పిలుపునిచ్చినది కూడా వారే చైనా దురాక్రమణ జరిపినప్పుడు యీ "గ్రూపు" కొందరిని పోలీసులకు పట్టించి యిచ్చిందన్న విషప్రచారాన్నిసూడా ప్రారంభించింది చైనా నాయకులే. చైనా, ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీ నాయకులు 1963 సెప్టెంబరులో సహవేళమై, భారత కమ్యూనిస్టుపార్టీ నాయకుల్ని "నెహ్రూ గూఢచారులు" అనీ, శ్రీ సుందరయ్య-బసవపున్నయ్యలాంటి "నిజమైన మార్క్సిస్టు - లెనినిస్టులు" నిర్వంచింపబడ్డ జైళ్ళు "డాంగే-నెహ్రూజైళ్ళు"అనీవర్ణించారు. పోటీపార్టీలకు "స్వాగతం యిస్తూ"నీ, వాటి స్థాపనల్ని "గౌరవించా"లనీ ఆదేశించిందికూడా చైనా, ఇండోనీషియాపార్టీల నాయకులే.

"డాంగే లేఖల" ప్రచారం లోగుట్టు

చైనా నాయకుల నినాదాలన్నింటినీ మన దేశంలో పార్టీచిచ్ఛిన్నకులు అనుగరుగునా అక్షరశః అమలుజరుపుతూ వచ్చారనేందుకు వారి పత్రికలు, వ్యాసాలు, ఉపన్యాసాలే తార్కాణం. ఆతర్వాత, తమ "వాదన"ను పూర్తిచేయడానికీ, చైనా నాయకుల విచ్ఛిన్న చర్యలకు ఊతంయివ్వడానికీ, "డాంగే లేఖలు" అనబడేవాటిని కనిపెట్టి, ప్రచారంలో పెట్టారు. పార్టీకమిటీలలో వాటిని చర్చకు పెట్టకుండా ఉండడానికి కారణంకూడా ఇదే. ఆ"లేఖలను" ప్రచారంలో పెట్టడంలో వారి ఉద్దేశం డాంగే అనే ఒక వ్యక్తిని అప్రతిష్ఠపాల్జేయడమే కాదు; మొత్త కమ్యూనిస్టుపార్టీని రెండుగా చీల్చి నాశనం చేయడం వారి ఉద్దేశం. ఒక వ్యక్తిని పార్టీనుంచి తొలగించడంకాదు, అసలు సమస్య: మొత్తం పార్టీనే చీల్చడం వారి పథకం.

ఈ పథకం చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకుల ప్రపంచ వ్యూహంలో ఒక భాగం.

ద.కొరియాలోవేలాది విద్యార్థుల పదర్శన

ప్రభుత్వ అన్యాయాలకు నిరసనగా; 132 మంది అరెస్టు

సియోల్, మే 25

గత మూడేళ్లుగా చేసిన 'అన్యాయాలకూ, అవినీతికీ' దేశానికి క్షమార్పణ చెప్పకోవాలని దక్షిణకొరియా అధ్యక్షుడు చుంగ్‌రీపాక్ ప్రభుత్వాన్ని నేడు ఏడువేల మంది విద్యార్థులు డిమాండు చేశారు.

విద్యార్థులు యూనివర్శిటీ ఆవరణలో సభలుజరిపి దుష్కృత్యాలు జరిపిన పోలీసు సైనికాధికారులను దండించాలనీ, ఒక వారం రోజున ఆపని జరపకపోతే ఏప్రిల్ 19 రాగలదనీ ఖఱఱ్ఱాన చెప్పారు. (1960 ఏప్రిల్ 19 న అధ్యక్షుడు సిగ్మన్‌రీపై విద్యార్థులు తిరుగుబాటు చేశారు.)

యూనివర్శిటీ ఆవరణలో సభల అనంతరం పట్టణ వీధులలో ప్రదర్శనలు జరపగా 132 మంది విద్యార్థుల్ని అరెస్టు చేశామని పోలీసులు తర్వాత ప్రకటించారు.

కలకత్తా అరెస్టులకు కమ్యూనిస్టుపార్టీ నిరసన

న్యూఢిల్లీ, మే 25

ధరలను స్థిరీకరించలేక పోయిన ప్రభుత్వ అసమర్థతను ఖండిస్తూ పశ్చిమ బెంగాల్‌లో ప్రదర్శనలు జరిపినందుకు రమారమి 400 మంది రాజకీయ పార్టీల, కార్మిక సంఘాల నాయకుల్ని అరెస్టుచేయడాన్ని నిరసిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం ఒక ప్రకటన చేసింది.

"కలకత్తాలోనూ, చుట్టుప్రక్కలనూ పెద్ద ఎత్తున కమ్యూనిస్టులను, సోషలిస్టులను, ఇతర ట్రేడ్‌యూనియన్ అధికారులను అరెస్టు చేసిన ప్రభుత్వవర్గపు భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శివర్గం తీవ్రంగా నిరసిస్తూంది.

"ధరలను ప్రభుత్వం అదుపుచేయలేక పోయింది. వానికి అసమర్థతని తెల్పడం న్యాయం. న్యాయబద్ధంగా శాంతియుతమైన సమ్మెనూ, హర్తాళనూ సాగించినందుకు కార్మిక ప్రజానాయకులను ప్రభుత్వం అరెస్టు చేసింది.

"పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వారిని వెంటనే దేశద్రోహం నిందల నుంచి విడుదల చేయాలి. వారితోనూ ఇతర ప్రజా నాయకులతోనూ కలిసి సంప్రదించి న్యాయబద్ధమైన ఆదరణ యోగ్యమైన పరిష్కార మార్గాన్ని కనుగొనాలనీ కోరుతూంది.

"అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చెయ్యాలనీ, ధరల నదుపు చేయడానికి దృఢ చర్య లవలంబించా లనీ, జే యిఆనీరింగ్ కార్మికుల సమ్మెను వెంటనే పరిష్కరించాలనీ ఎఐటియుసి డిమాండు చేస్తూంది. ఈసంయుక్త కార్యాచరణను విజ్ఞప్తి చేసిన ట్రేడ్ యూనియన్లను హృదయ పూర్వకంగా సమర్థిస్తున్నాము. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తలపెట్టిన నిర్బంధచర్యలను నిరసించవలసిందిగా ప్రజాసీకానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

కేంద్ర ప్రభుత్వం కలగ చేసుకొని పరిస్థితులను చక్కబరచ వలసిందిగా ఎఐటియుసి కోరుతూంది.

ముఖ్యప్రదేశ్ లేఖ:

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల్లో కనీవినీ ఎరుగని అక్రమాలు

భోపాల్, మే 26

ముఖ్య ప్రదేశ్‌లో యిటీపల ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి, కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల సందర్భంలో రాష్ట్రంలో కాంగ్రెసువాదులు వ్యవహరించిన తీరు పరిశీలిస్తే, లక్ష్య శుద్ధితోబాటు, ఆ లక్ష్యాన్ని సాధించడానికి అనుసరించే విధానాలు గూడా పరిశుద్ధంగాపుండాలని తరచుగా కాంగ్రెస్ పెద్దలు చెప్పే నీతి యెంత బాటకమో దోధపడుతుంది.

పి. సి. సి. ఎన్నికలలో ప్రతినిధులను ఆకట్టుకోవడానికి జరిగిన అక్రమాలు యిన్నని చెప్పలేము. ప్రతినిధుల్ని బాహాటంగా బెదిరించారు. ప్రభుత్వ వాహనాలనేకాదు. ప్రభుత్వ ఉద్యోగుల పలుకుబడిని సైతం బాహాటంగా వినియోగించారు.

ఓటర్లను ప్రభావితం చేసేందుకు పార్టీయేతరులనూ, సంఘ వ్యతిరేక శక్తులను గూడా రంగంలోకి దించారు. డి. సి. సి కార్యాలయాల ముందు పోలీసుల పహారాలు యేర్పాటు చేశారు.

1961 సభ్యత్వం ఆధారంగానే ఎన్నికలు జరిగి అధికార బలం చేకిపోవడంలో అనధికార వర్గానికి రీవ పరాజయం కల్గింది. రాష్ట్రంలోని బడా బియ్యం వ్యాపారస్థులు సెప్టెంబరువరకూ తమకి - దేశ్‌ముఖ్ గ్రూపునే సమర్థించుకూ వుండేవారు, దరిమిలా వారు తమ వైఖరి మార్చుకొన్నారు. క్రింద్రాయి ఎన్నికలలో అనధికార వర్గానికి పరాజయాలు వచ్చాయి. అయితే పి. సి. సి. దళారోహణ అంతా వారుహస్తగతమైంది. మంత్రి వర్గసమక్షం అధ్యక్షుడు కనహయ్యలాల్ ఖాడీవాల, అనధికార పక్షం అధ్యక్షుడు శ్రీ మూల్‌చంద్ లహెరాను 45 ఓట్ల మెజారిటీతో ఓడించాడు.

తమ బలం పెరుగుదలతో, మంత్రివర్గ పక్షం, అనధికార పక్షంచేసిన రాజీప్రతిపాదనలను పూర్తిగా తిరస్కరించింది. పరిస్థితిపనకు అనుకూలంగాలేదని గమనించిన అనధికార వర్గం డాక్టర్ కలూను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ప్రతిపాదించింది. శ్రీ కాట్జూ మంత్రివర్గ పక్షమైన మిశ్రాగ్రూపుకు సన్నిహితులుఅయిన మంత్రివర్గపక్షంవారు తమ ప్రత్యర్థుల్నిపూర్తిగా దిక్కుతోచేయడానికే నిశ్చయించుకొని యీ ప్రతిపాదనను సైతం త్రోసివేశారు.

అసెంబ్లీపార్టీకి చెందిన 15 ఓట్లు అధికార పక్షానికే లభించాయి. అధ్యక్షస్థానంలో కూర్చున్న శ్రీ మిశ్రా రూలింగ్‌కు నిరసనగా అనధికారపార్టీయులు వాకౌట్ చేశారు. ఆ తదుపరి తభతమల్ - లెహరావర్గీయులు చాలామంది అధికారపక్షంలో చేరిపోయారు.

లెహరా గ్రూపును అనుసరించే పన్నెండు మంది ఎన్నికల్లో పాల్గొనలేదు. మరో డజన్ మంది. అధికారపక్షంతో చేతులు కలిపారు. ముఖ్యమంత్రికి బద్దవిరోధి ఒకరణ్ణి మంత్రివర్గంలో చేర్చుకుంటామని ఆశచూపి, మరికొందర్ని సహకార సంఘాల్లోనూ, యితరత్రానూ వారు ఇడుక్కున్న చిక్కులనుండి బైటపడవేస్తామని బుజ్జగించి అధికార పక్షం తన వైపు రాబట్టుకొంది.

కుతంత్

పాథెట్ లావో సేనల విజృంభణ

ప్రభుత్వ పక్ష సైన్యం చేసుకొని మరింత ముందుకు పురోగమిస్తున్నట్లు వెల్లడి

వియంతియానే, మే 25

ప్రభుత్వ పక్షం స్వాధీనంలో ఉన్న ముంగ్ ఫేంగ్‌ను పాథెట్ లావో సైనికులు శనివారం చేసుకొన్న తర్వాత జార్స్ మైదానానికి, ఉత్తర, దక్షిణ దిశలుగా ఆ సైన్యాలు పురోగమిస్తున్నాయని పశ్చిమ దేశాల సైనికవర్గాలు ఇక్కడ తెలియజేసాయి.

మధ్య లావోస్‌లో తట్టు పక్షానికి చెందిన అతి పెద్ద స్థావరాలలోని ఒకటియిన ముంగ్ ఫేంగ్ పాథెట్‌లావో సైనికుల కైవసం అయినట్లు రక్షణమంత్రి గతరాత్రి ప్రకటనచేశారు.

జార్స్ మైదానంలో తటస్థవాదుల స్వాధీనంలో ఉన్న అతిపెద్దదైన ముంగ్ ఫేంగ్ పాథెట్‌లావో సైన్యాల కైవసం అయినట్లునే దీన్నుట ప్రకటించారు.

ఈ పట్టణం పాథెట్ లావో సైన్యాలు పట్టుకొనకముందే తటస్థ వాదుల సైన్యాలు అధికార వర్గాలు తెలియచేశాయి. నైరుతిగా దెబ్బతిన్న దూరంలో ఉన్న లువాంగ్ ప్రబాంగ్ వైపు ఆ సైన్యాలు కదలిపోతున్నాయి.

తటస్థవాదుల స్వాధీనంలో ఉన్న పాక్ పాసెకు సమీపంలో ఉన్న ఎక్సియాంగ్‌వాంగ్‌కు దక్షిణంగా ఉన్న భాగం పట్టుంపై పాథెట్ లావో సైన్యాలు వత్తిడి ఎక్కువచేస్తున్నాయి.

మువాంగ్ ఫేంగ్ పాథెట్ లావో సైన్యాలు 36 గంటలపాటు దాడి చేశాయి. ముంగ్ ఫేంగ్ అన్ని కాలర్లోనూ పని కొచ్చే విమానాశ్రయాన్ని ఆమెరికా నిర్మించింది.

కాంగ్లీ నాయకత్వాన సుమారు 7 వేలమంది సైనికులు తిరిగి సమీకృతమౌతున్నట్లు వియంతియానేవర్గాలు తెలియజేస్తున్నాయి.

లావోస్‌లో ఐరాస జోక్యానికి బ్రిటన్ మద్దతు

ఐరాస, మే 25

ఇండో-చైనాలో శాంతిస్థాపనకు ఐ.రా.స. జోక్యం కలుగజేసుకోవాలన్న అమెరికా సూచనకు బ్రిటన్ నేడు బలపరచింది. లావోస్‌పై 14 దేశాల మహాసభ జరగాలన్న ప్రతిపాదనను వ్యతిరేకించింది.

బ్రిటన్ ప్రతినిధి సర్ ఫ్రెడరిక్ డీన్ నేడు భద్రతామండలిలో ప్రసంగిస్తూ ఆటువంటి మహాసభ వలన ఎటువంటి ప్రయోజనం పొందించబడదని అన్నారు.

లావోస్‌కు భారతీయ వైద్య బృందం

న్యూఢిల్లీ, మే 25

లావోస్ ప్రభుత్వ కోరికను పురస్కరించుకొని ఆదుగుడు అధికార్లతో సహా 41 మంది భారతీయ సైనిక వైద్యబృందం గురువారం జయలుదేరి లావోస్‌కు వెళ్ళనున్నది.

ఈ వైద్యబృందం లెఫ్టినెంట్ కర్నల్ గురుదయాళ్‌సింగ్ అధ్వర్యాన పనిచేస్తుంది.

ఐ. రా. స. నుండి కాశ్మీర్ సమస్య ఉపసంహరణ

ఇంకా కాలం ఆసన్నం కాలేదని మీనన్

బెంగుళూరు, మే 25

ఐ.రా.స. నుండి కాశ్మీర్ సమస్య భారతదేశం ఉపసంహరించుకొనే కాలం ఇంకా రాలేదని మాజీరక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్ నేడిక్కడ పత్రికలవారితో అన్నారు.

అందుకు ఆయన మూడుకారణాలు చెప్పారు.

1. వివాదంలో భాగస్వాములయిన భారత పాకిస్తాన్‌లు రెండూ అందుకు అంగీకరించాలి.

2. భారతదేశమే తనంతటతాను అందుకు పూనుకుంటే వచ్చే పరిణామాలన్నింటికీ బాధ్యత మనదే అవుతుంది.

3. ఉపసంహరణకు బహుశా బహుళరాజ్య సమితే అంగీకరించకపోవచ్చు.

అబ్దుల్లా పాకిస్తాన్ పర్యటన గురించి అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ మీనన్ సమాధానం ఇస్తూ, ఆయన పర్యటనవల్ల సరైన ఫలితం వుంటే, ఎవరైనా పరే ఎటువంటి మినహాయింపులు లేకుండా అహ్వానిస్తాను. ముందు అబ్దుల్లాకే అటువంటి విశ్వాసంలేదు. ముందు పాకిస్తాన్ ఆక్రమించుకున్న భూభాగాలను ఖాళీ చేయనిదే, అంగీకారం కుదురటమనేది అసాధ్యం.

చైనా ప్రస్తుతం విస్తరణ ధోరణిలో వున్నందున చైనా-భారత సంబంధాలు ఇంతలో మెరుగవుతాయని తానాశించటం లేదన్నారు.

జెక్ రాజధానికి యం. జె. దేశాయ్ ఆగమనం

ప్రాగ్, మే 25

భారత విదేశాంగ వ్యవహారాల కార్యదర్శి శ్రీ యం. జె. దేశాయ్ నిన్న మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు.

జెక్ ప్రధానితో, విదేశాంగశాఖమంత్రితోనూ ఆయన సంభాషిస్తారు.

డాక్టర్ బాలిగా మృతికి సంతాపం

జబల్‌పూర్‌లో

జబల్‌పూర్, మే 25

భారత-సోవియట్ సాంస్కృతిక సంఘం సభ్యులూ, జబల్‌పూర్ పౌరులు సంయుక్తంగా సమావేశమై డాక్టర్ బాలిగా మృతికి సంతాపం వెలిబుచ్చారు. పై ప్రదేశంలోనూ, భారత సోవియట్ మైత్రిని బలపరచడంలోనూ, డాక్టర్ బాలిగా చేసిన కృషికి మనం బహుధా కృతజ్ఞులమని అన్నారు.

నిడదవోలులో

నిడదవోలు, మే 25

భారత సోవియట్ సాంస్కృతిక సంఘం, భారత శాంతి సంఘాల నిడదవోలు శాఖలు కలసి 23 వ తేదీన సంయుక్తంగా సమావేశమై డాక్టర్ బాలిగా మృతికి సంతాపం వెలిబుచ్చారు.

డాక్టర్ బాలిగా యావద్భారత దేశాన్ని, ప్రపంచాన్ని మాదిరి తన కుటుంబంగా ఎంచుకున్నారనీ, అందుచేత యావత్తు దేశమూ, ప్రపంచమూ ఈరోజు అదనపు బాధపడ్డ అర్హులు అయినందుకు తెలియచేశారు.

డాక్టర్ బి. వి. ఎల్. ఎన్ రాజు సంతాపం

ఆంధ్రప్రదేశ్ శాంతి సమితి ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సంఘ ఉపాధ్యక్షులు అయిన డాక్టర్ బి. వి. ఎల్. ఎన్. రాజు నేడొక ప్రకటనచేస్తూ, డాక్టర్ బాలిగా తన యావజ్జీవితాన్ని శాంత్యభ్యుదయాలకొరకు ధారపోశారనీ, ఆయన మృతివల్ల దేశం ఒక గొప్ప వైద్యశాస్త్రజ్ఞుని, ఒక గొప్ప మానవతా వాదిని గోల్పోయిందని అన్నారు.

పరిశ్రమల్లో ఉమ్మడి మేనేజిమెంటు

పథకాల విఫలత

కేంద్ర కార్మిక శాఖ ఉప మంత్రి వ్యాఖ్య

కోయంబత్తూరు, మే 25

కొన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలతో సహా 60-70 పారిశ్రామిక సంస్థలలో యేర్పాటు చేసిన ఉమ్మడి మేనేజిమెంటు కౌన్సిళ్ళు తమ విధులను సంతృప్తికరంగా నిర్వహించ లేక పోతున్నవని కేంద్ర కార్మిక శాఖ ఉప మంత్రి శ్రీ ఆర్. కె. హజరియా నిన్న యిక్కడ పత్రికలవారితో చెప్పారు.

పారిశ్రామిక కార్మికులకోసం గృహ నిర్మాణ పథకాలను త్వరితంగా అమలు జరపాలనే ప్రభుత్వం కోరుతూ వుంది. అయితే, సిమెంటు, ఆస్ బెస్టాస్‌లవంటి సామగ్రి కొరత యిందుకు అడ్డంకిగా వుందని ఆయన చెప్పారు.

వ్యవసాయ కార్మికులకు రోజుకు యాభయికి తగ్గకుండా కనీస వేతనాల రేట్లను నిర్ణయించాలని కేంద్రం వివిధ రాష్ట్రాలకు సూచించిందని ఆయన చెప్పారు.

బోనస్ కమిషన్ నివేదికపై వివిధ వర్గాలనుండి వచ్చిన అభిప్రాయాలనూ, వ్యాఖ్యలనూ సమీక్షించిన తదుపరి మాత్రమే ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాగలదని ఆయన అన్నారు.

కంట్రాక్టు పద్ధతిని నిషేధించేంచుకు ఒక బిల్లు తేవాలనే విషయంగూడా ప్రభుత్వ మాదనలో వున్నట్లు ఆయన చెప్పారు.

సోషలిస్టుపార్టీ ప్రత్యేకజాతీయకమిటీ

కలకత్తా, మే 24

ఈ రాత్రి యిక్కడ సమాప్తమైన సోషలిస్టుపార్టీ ప్రత్యేక సదస్సు దాని ప్రత్యేక జాతీయ కమిటీకి 11 మంది సభ్యులను ఎన్నుకున్నది.

సభ్యుల పేర్లు: శ్రీ నల్లశివం, అధ్యక్షుడు (తమిళనాడు), శ్రీ గోరాబార్పోరా, జనరల్ సెక్రటరీ (అస్సాం), శ్రీ రాజ్‌నారాయణ్ (యు. పి.), శ్రీ మధూరిమాయే (మహారాష్ట్ర), శ్రీ కమలా బాలేశ్వర్ దయాళ్ (మధ్య ప్రదేశ్), శ్రీ భూపేంద్ర నారాయణ్ మండల్, పార్లమెంటు సభ్యుడు (బీహార్), శ్రీ రామేశ్వర్ యాదవ్, పార్లమెంటు సభ్యుడు (బీహార్), శ్రీ జగదీష్ జోషి (మధ్య ప్రదేశ్), శ్రీ జి. మురహరి (మధ్య ప్రదేశ్), కుమారి సరస్వతి అమ్మాళ్ (కేరళ), రాయ్ రాయ్ (ఒరిస్సా).

ప్రత్యేక జాతీయ కమిటీ ప్రథమ సమావేశం ఢిల్లీలో జూన్ 6, 7, తేదీలలో జరుగుతుంది.

అధ్యక్షుడు శ్రీ నల్లశివం, సంలీన తీర్మానాన్ని ఆమోదించినందుకు కార్యకర్తలను అభినందించి, "కాంగ్రెస్ దుష్పరిపాలన"ను అంతమొందించబడానికి ప్రజలు వివిధగా యీ కొత్త పార్టీలో చేరాలని ఉద్బోధించినారు.

కాశ్మీర్ సమస్యపై భద్రతా సంఘం చర్చ

భారతదేశానికి అనుకూలంగా ఉన్నదని చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, మే 25

భారతదేశ లౌకిక రాజ్యాంగ వ్యవస్థకు కాశ్మీర్ ప్రతిబంధమని, భారతదేశంలో కాశ్మీరు అంతర్భాగమనే మౌలికవాస్తవానికి భిన్నమైన రీతిలో పాకిస్తాన్‌తో సంధానాలు జరిపే సమస్య లేదని కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా నేడు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల సమావేశంలో స్పష్టంచేశారు.

భద్రతా సంఘ సమావేశంలో కాశ్మీరు సమస్యపై ఈ మధ్య జరిగిన చర్చను వివరిస్తూ పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ సమావేశంలో శ్రీ చాగ్లా ప్రసంగించారు.

ఈ సమావేశానికి పార్టీ ఉపనాయకులు శ్రీ కె. సి. రెడ్డి అధ్యక్షత వహించారు. దాదాపు 180 మంది సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

కాశ్మీరులో కొంత భాగం ఆక్రమంగా పాకిస్తాన్ అక్రమణలో ఇప్పటికీ ఉన్నదనే ప్రధాన విషయాన్ని ఎవరూ మరువరాదని శ్రీ చాగ్లా నొక్కి చెప్పారు.

కాశ్మీరుసమస్యపై భద్రతాసంఘంలో సాగిన చర్చ, గతంకంటే ఈసారి భారత దేశానికి అనుకూలంగా ఉన్నదని, చివరకు పాకిస్తాన్ తన తీర్మానాన్ని ప్రతిపాదించేందుకుగాను ఏ సభ్యుడిని పొందలేకపోయిందని చాగ్లా తెలియచేశారు.

అమెరికా వైఖరిలోగూడ కొంత మార్పు వచ్చిందని ఆయన అన్నారు.

పాత్రికేయుల సమస్యలను గురించి ఒక మెమొరాండంను హైదరాబాద్‌లో కేంద్రకార్మిక మంత్రి శ్రీ సంజీవయ్యకు ప్రదేశ్ పాత్రికేయుల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ వి. నాగేశ్వర రావు సమర్పించారు.

పి. యస్. పి. ఫార్వర్డ్ బ్లాకు సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక

మద్రాసు, మే 24

నిన్న యిక్కడ జరిగిన ఒక సమావేశంలో పి. యస్. పి. ఫార్వర్డ్‌బ్లాకుకూ, ఈ రెండు పార్టీలకూ అనుబంధింపబడిన కార్మిక సంఘాలకూ చెందిన 1007 మంది సభ్యులు కాంగ్రెస్‌లో చేరినారు.

సమావేశానికి హాజరైన శ్రీ కామరాజ్ నాడార్ వాళ్ళకు స్వాగతం చెప్పినారు.

ప్రజాస్వామిక సోషలిజాన్ని ప్రేమించే వాళ్ళందరూ, యే పార్టీకి చెందినవారైనా, కాంగ్రెస్‌లో చేరడం సహజమే అని ఆయన అన్నారు.

వీళ్ళచెంత యింకా చేలకొంది కొత్తవాళ్ల కాంగ్రెస్‌లో చేరుతారని ఆయన ఆశాభావం ప్రకటించినారు.

ఇంఫాల్, మే 24

రక్షణ బలాలకూ, నాగామిలోహులకూ జరిగిన కొట్లాటలో భద్రతను తప్ప కొంత ప్రాంతాలలో శాంతి భద్రతల పరిస్థితిలో యేమీ మార్పు లేదని మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ కోబిరెంగ్ సింగు నేడు యిక్కడ అన్నారు.

తుఫానుపల్లు దీపాలులో 16 మంది మృతి: 300 మందికి గాయాలు

పాట్నా, మే 24

ఎన్నడూ కనీవినీ ఎరుగని పెను తుఫాను దీపస్థలితంగా యిండ్లు పూలి, ఇంట్లదైనున్న ఇనుపరేకులు చేపడంచేత హాజ్నాపుమీదుగా 16 మందికిపైగా మరణించారు. మరో 300మందికి పైగా గాయపడ్డారు.

పూర్ణియా జిల్లాలోని కతారియా జిల్లాలో ఈ దుర్ఘటన జరిగింది.

రెండు గ్రామాలు అసలు పూర్తిగా ధ్వంసమయి పోయాయి. ఈ గ్రామాలలో సుమారు 50 కుటుంబాలు వున్నాయి.

ఇండోచైనాపై జెనీవా సమావేశం

కాంబోడియా, ఫ్రాన్సుల ఏకాభిప్రాయం

ప్నామ్‌పెన్, మే 24

ఇండో చైనాపై 1954 లో జరిగిన జెనీవా సభను మరల సమావేశపరచడాన్ని కాంబోడియా ప్రధాని శ్రీ సిహనౌక్ కు ప్రెంచి అధ్యక్షుడు శ్రీ డిగోల్ వ్రాసిన లేఖను నేడు కాంబోడియా వార్తాసంస్థ ప్రకటించింది.

లావోస్‌పై చేసిన జెనీవా నిర్ణయాలకు అలేఖ ప్రాముఖ్యం ఇచ్చింది. అలేఖలో ఇలా వుంది.

"దక్షిణవియత్నాం సమస్య రాజకీయంగా తప్ప మరోవిధంగా పరిష్కారంకాదు. ఖ్మెర్ (కాంబోడియా) ప్రభుత్వతటస్థదేశంలో స్వాతంత్ర్యం, శాంతిభద్రత కాపాడుకొస్తూంది. ఈ ప్రాంతంలో కల్లోలస్థితి కలుగరేదంటే కాంబోడియాయే ముఖ్యకారణం.

1954 లో ఒప్పందం జరిగిన విధంగానే ఇండో చైనా సమస్యలను తిరిగి ఎత్తుకొనే టందుకు జెనీవా సమావేశం జరపాలన్న శ్రీ సిహనౌక్ ప్రతిపాదనను చైనా బలపరుస్తూంది.

"ప్రస్తుతం బ్రిటిష్, అమెరికాప్రభుత్వాలతో సంప్రతింపులు జరుగుతున్నాయి. కాని, పిస్త్వత అంతర్జాతీయ సమావేశం ప్రతిపాదనకు గట్టి అభ్యంతరాలు తెలుపబడుతున్నాయి. అభిప్రాయ సామ్యంతో ఫ్రాన్సు కాంబోడియాతో సహకరిస్తూనే వుంటుంది."

స్రెంది రాజకీయవిధానం సాహసాపేక్షతు పట్టుదల విడవకుండా పనిచేస్తూందనీ, ఇండో చైనాపై సర్వాంగీకృత ఒప్పందానికి అన్ని ప్రభుత్వాలచేతనూ ఒప్పించడానికి కృషిచేస్తున్నదనీ అభినందిస్తూ శ్రీ సిహనౌక్ శ్రీ డిగోల్‌కు సమాధానం వ్రాశారు.

అణ్వస్త్ర నిషేధ ఒప్పందానికి జపాన్ పార్లమెంట్ ఆమోదం

టోకియో, మే 24

జపాన్ పార్లమెంటు నేడు అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందానికి తన ఆమోదాన్ని తెలిపింది. ఎగువ సభలో ఈ ఒప్పందానికి అనుకూలంగా 151 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 3 వచ్చాయి.

ఈ ఒప్పందాన్ని దిగువ సభ ఇదివరకే ఆమోదించింది. జపాన్ ఈ ఒప్పందంపై సంతకం చేయడానికి ముందు మంత్రివర్గం కూడా దానిని లాంఛనంగా ఆమోదించాలి.

సహకారరంగంలో ధాన్యం మిల్లులు

నడపటానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, మే 25

సహకార రంగంలో కొన్ని ధాన్యం మిల్లులు నడపటానికి ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర సహకార శాఖామంత్రి శ్రీ కోట రామస్వామి నేడు పత్రికల వారికి తెలియచేశారు.

ప్రస్తుత మున్న ధాన్యం మిల్లులను తీసుకొనే విషయమై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం చేయలేదని అన్నారు.

సహకార మంత్రుల సమావేశం జూన్ నెలమధ్యలో జరుగకుండని ఆయన అన్నారు.

గ్రామీణ నీటి సప్లయి పథకాలు

రాష్ట్రాలకు ప్రణాళికా సంఘం సూచన

న్యూఢిల్లీ, మే 25

మన్నే అరు సంవత్సరాలలో గ్రామీణ నీటి సప్లయి పథకాలకు సంబంధించిన పరిశీలనను పూర్తి చేయవలసినదిగా ప్రణాళికా సంఘం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

గ్రామీణ నీటిసరఫరా పథకాలకు సంబంధించిన వివరాలను సేకరించాలని గత సంవత్సరం ప్రణాళికా సంఘం వార్షిక చర్చలలో సూచనలు వచ్చాయి.

నేటి సమస్య తీవ్రతను ఒట్టి గ్రామాలను కొన్ని గ్రూపులుగా కేటాయించాలని ప్రణాళికా సంఘం పేర్కొన్నది.

1964-65 లో ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమాలకు గాను రాష్ట్ర ప్రభుత్వాలు కివ్వ దానికి 83 కోట్లను ప్రణాళికా సంఘం కేటాయించినట్లు తెలుస్తున్నది.

గ్రామాల స్థాయిలో బావులు వగైరా త్రవ్వటంవంటి కార్యక్రమానికి ఈ నిధిని వినియోగిస్తారు.

పంపింగ్‌వంటి, ఇంజనీరింగ్ స్వభావం కలిగిన పథకాలకు మరో కోటి రూపాయలు కేటాయించింది.

ఈ పథకాలను వినియోగించటంలో షెడ్యూలు కులాలకు, గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది.

ఆయూబ్‌తో నెహ్రూ సంప్రదింపులు జరపాలట

"న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్" సూచన

న్యూయార్కు, మే 24

కాశ్మీర్ తగాదా విషయమై పరిష్కారానికి పాకిస్తాన్‌తో రాయబారాలు జరపమని "న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్" పత్రిక నేడు ప్రధాని నెహ్రూను కోరింది.

నేడు ప్రాసిన సంపాదకీయంలో, పాకిస్తాన్ అధ్యక్షునితో రాజీపడాలనే కోర్కెతో ప్రధాని నెహ్రూ రాయబారాలు జరపాలనీ, ఇతరవరకూ ప్రధాని ఆ పని చేయదేనని వ్రాసింది.

ఆ పత్రిక యింకా యిలా వ్రాసింది:

"ఈ విషయంలో మనం పట్టనట్లు ఉండకూడదు. ఎంత పట్టనుకున్నా దీనిలో పాల్గొనకుండా తప్పించుకోలేము. కాశ్మీర్ సమస్య పరిష్కారం కానంతకాలం భారతదేశానికి ఏ మేరకు మనం సహాయం చేస్తున్నామో ఆ మేరకు పాకిస్తాన్‌తో మన సంబంధాలు దెబ్బతింటున్నాయి.

"భారతదేశ రక్షణమంత్రి రాకమూలంగా మన సహాయం పెరగవచ్చు. అయితే తాను ఆక్రమించుకున్న భూభాగాన్ని అట్టిపెట్టుకొటానికి (అమెరికా ఆయుధాల సహాయంతో) భారతదేశానికి మద్దతు యిస్తున్నామని పాకిస్తాన్ అభిప్రాయపడుతోంది.

"భారతదేశంతో మన సంబంధాలు బలపర్చుకోవాలి. అయితే, పాకిస్తాన్‌తో ఉన్న సంబంధాలను చెడగొట్టే విధంగా మాత్రంకాదు. ప్రపంచంలోని రెండు వ్యవస్థల లోనూ మంచిని మనం తీసుకుంటాం. అదే విధంగా వారు కూడా రెండు వ్యవస్థల లోని మంచిని ఎందుకు తీసుకోవటంలేదో కారణం కనపడదు. ప్రధాని నెహ్రూ తన వాగానాన్ని నిలబెట్టు కుంటే, పాకిస్తాన్‌తో పరిష్కారానికి ప్రత్యక్ష రాయబారం సాగిస్తాం."

మధ్య ప్రదేశ్ ఐ. యన్. టి. యు. సి. నాయకుల విడుదల

ఇందోర్, మే 25

ఐ. యన్. టి. యు. సి. కి చెందిన రెండు గ్రూపుల మధ్య కొట్లాటలుజరిగిన సందర్భంలో ఇటీవల అరెస్టుచేసిన మధ్యప్రదేశ్ ఐ. యన్. టి. యు. సి. నాయకులను ప్రభుత్వం నేడు విడుదల చేసింది.

నిన్న సమావేశమైన మంత్రివర్గం వారిని విడుదల చేయాలని నిర్ణయించింది.

ప్రస్తుతం సమ్మెకు నాయకత్వం వహించుచున్న ఇందోర్ మిల్‌మజదూర్ సంఘ మాజీ అధ్యక్షుడు శ్రీ వర్మ, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ తివారిలతో పాటు వారి వారి వెనుక కొట్లాటలలో పాల్గొన్న కార్యకర్తలను కూడా విడుదల చేశారు.

వర్మను, తివారిని సిబ్రవరి 9 వ జరిగిన కొట్లాటల సందర్భంలో రక్షణ చట్టం క్రింద అరెస్టు చేశారు.

పాక్ అధ్యక్ష పదవికి శ్రీమతి జిన్నా పోటీ

చేసే అవకాశంలేదట

ఢాకా, మే 25

ప్రతిపక్షం తరఫున పాకిస్తాన్ అధ్యక్ష పదవికి జరిగే ఎన్నికకు శ్రీమతి ఫతిమా జిన్నా పోటీచేసే అవకాశం లేదని జాతీయ కాంగ్రెస్ పక్షపక్ష నాయకుడు శ్రీ ఎ. యన్. ఖాన్ తెలిపారు.

ఒక మహిళ అధ్యక్ష పదవికి పోటీ చేయడానికి రాజ్యాంగం రీత్యా వీలున్నదీ లేనిదీ తనకు తెలియదని ఆయన నిన్న పత్రికా విలేకరులతో అన్నారు.

శ్రీమతి జిన్నాను పాకిస్తాన్‌లోని అన్ని వర్గాలు గౌరవిస్తున్నాయని, ప్రస్తుత రాజకీయ వివాదాల్లో ఆమె తలదూర్చుతుందని తాను అనుకోవటం లేదని ఆయన అన్నారు.

భారత-పాకిస్తాన్‌ల సఖ్యత

కాశ్మీర్ ప్రజల భవిష్యత్తు

ముఖ్యమని శ్రీ అబ్దుల్లా

రావల్పిండి, మే 24

కాశ్మీర్ ప్రజల భవిష్యత్తు భారత-పాకిస్తాన్ దేశాల పరస్పర స్నేహంపై ఆధారపడివుందని షేక్ అబ్దుల్లా నేటి సాయంత్రం యిచ్చిన ప్రకటించారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఆహ్వానంపై అబ్దుల్లా యిచ్చటకు వచ్చారు. ఇచ్చటకు వచ్చిన తరువాత అయూబ్‌ఖానుతో కలుసుకున్న 20 నిమిషాలు గడిచాయి. రేపు ఉదయం తొమ్మిది గంటలకు తిరిగి కలుసుకుంటారు. తరువాత హోంమంత్రి హబీబుల్లా ఖాన్‌తో కూడా అబ్దుల్లా కలుసుకుంటారు.

ఇచ్చటి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అబ్దుల్లా, ఉభయ దేశాల మధ్య సఖ్యత నెలకొల్పటానికి మార్గాలను, పద్ధతులను గురించి అధ్యక్షునితోనూ, ఆయన సహచరులతోనూ సంభాషణలు జరుపుతానన్నారు.

భారతదేశ నాయకులు యిచ్చిన సహకారం, సహృద్భావం పాకిస్తాన్ నాయకుల నుంచి కూడా లభించినట్లయితే, దేశ విభజన వలన కలిగిన గాయాలు మానటానికి ఉభయదేశాల సఖ్యతతోనూ, స్నేహంతోనూ తమకంటే ఎంతో దూరం లేదన్నారు.

తన సమీప సరిహద్దుదేశమైన పాకిస్తాన్‌తో సఖ్యత, స్నేహం ఏర్పాటు చేసుకుంటే భారతదేశ స్వాతంత్ర్యం పటిష్టవంతమౌతుందన్నారు.

ఉభయదేశాలమధ్య సంబంధాలు చెడిపోవటానికి కారణాలలో కాశ్మీరు సమస్య ప్రధానమనీ, ఆ సమస్య పరిష్కారమైతే యితర అపార్థాలన్నీ తొలగిపోతాయనీ చెప్పారు.

భారతదేశంతో, కాశ్మీర్ సమస్య పరిష్కారానికి మార్గంలేదనే ఒక రకమైన నిస్పృహ తాను చూచాననీ. అయితే తాను మాత్రం నిస్పృహ చెందటంలేదనీ చెప్పారు. సుహృద్భావం ఉన్నట్లయితే సాధ్యంకానిదేదీ లేదన్నారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి తాను మూడు సూచనలు చేశాననీ. ఆ మూడు సూచనలను వారు అంగీకరించినట్లయితే, కాశ్మీర్ సమస్య పరిష్కారానికి యీ మూడింటిలో పైనిదైనా ఆధారం చేసుకోవచ్చు నన్నాడు.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఏ మార్గమైనా భారతదేశ లౌకిక రాజ్యాంగాన్ని బలహీనపర్చేదిగా ఉండకూడదని తాను ఎందుకు ఆదుర్దాపడుచున్నదీ వివరిస్తూ, కాశ్మీర్ సమస్య పరిష్కార మార్గం భారతదేశంలోని లౌకిక, అభివృద్ధికర శక్తులను బలహీనపరిస్తే, భారతదేశంలోని మైనారిటీలకు హాని కలుగుతుందన్నారు.

భారత దేశంలోని ఆయుధాల్లో మైనారిటీలను చిక్కుల్లో పెట్టటానికి పాకిస్తాన్ అంగీకరించదని తనకు తెలుసునన్నారు.

ఉభయ దేశాలమధ్య సుహృద్భావం ఉండాల్సిన అవసరాన్ని వొక్కిచెబుతూ పాకిస్తాన్ స్వేచ్ఛ, సార్వభౌమాధికారంకలిగిన స్వతంత్ర దేశమనీ, పాకిస్తాన్ సంపాదించటం కష్టమేమీ కాదుగాని స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోవటం చాలా కష్టమన్నారు.

దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించటానికి ప్రతి పాకిస్తానీయుడు మార్గాలను, పద్ధతులను తీసుకొనటానికి ప్రయత్నించాలని చెప్పారు.

సరిహద్దు దేశంలో సఖ్యత, స్నేహం నెలకొల్పుకుంటే పాకిస్తాన్ స్వాతంత్ర్యం బలహీన పడకపోగా, స్వాతంత్ర్యాన్ని బలపర్చుతుందని, తద్వారా అదేక సమస్య కూడా పరిష్కార మౌతుందని చెప్పారు.

కాశ్మీర్ ప్రజల భవిష్యత్తు భారత-పాకిస్తాన్ దేశాల స్నేహస్నేహంపై ఆధారపడి ఉందనే నిర్దిష్ట నిర్ణయానికి వచ్చానని, ఆ స్నేహాన్ని నెలకొల్పడానికి కృషిచేయటం, యుద్ధవరమణలేని పొడవున మొహరించి ఉన్న ఉభయదేశాల సైన్యాలు తొలగిపోయే మార్గం తనకు కనపడటం లేదన్నారు.

నిర్దిష్ట ప్రతిపాదనలు ఏమైనా తీసుకొచ్చారా; అన్నప్రశ్నలకు సమాధానం చెబుతూ, నిర్దుష్ట మార్గం తనవద్ద ఏదీలేదనీ, కానీ ఉభయ దేశాలమధ్య సఖ్యత, స్నేహం వాట వాంఛిస్తూ ఉంటే చర్చలద్వారా, భారత-పాకిస్తాన్ ప్రజలను సంతృప్తిపరిచే విధానమే తాకుంటా కాశ్మీర్ ప్రజల కోర్కెలనుకూడా తృప్తిపరచే సూత్రాన్ని తయారుచేసుకో వచ్చునన్నారు.

1948 సంవత్సరం తరువాత రావల్పిండి రావటం యిదే ప్రథమమని చెప్పి తన కూ, తన సహచరులకు యిచ్చిన ప్రజలు యిచ్చిన పని స్వాగతానికి తన కృతజ్ఞతలను వెల్లడించారు.

అయూబ్‌తో షేక్ అబ్దుల్లా భేటీ

రావల్పిండి, మే 25

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో షేక్ అబ్దుల్లా నేడు రెండు గంటలపాటు సంభాషణలు జరిపారు. తమ సంభాషణలు సంతృప్తికరంగా సాగుతున్నాయని ఆ తరువాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

కాశ్మీర్ సమస్యపై ఏదైనా అంగీకారం కుదిరిందా? అని అడిగినదానికి పరస్పరం అభిప్రాయాలు తెలుపుకోవటం జరిగినవని అబ్దుల్లా అన్నారు. పరిష్కారానికిమరికొంతకాలం పట్టుతుందనీ తానెప్పుడూ ఆశావాదినని అన్నారు.

రేపు తిరిగి అధ్యక్షుని కలుసుకుంటానని షేక్ అబ్దుల్లా అన్నారు.

అయూబ్‌ఖాన్‌తో మాట్లాడినతరువాత అయన ప్రధాన కార్యదర్శితోను షేక్ పక్షపాతాల మంత్రత్వశాఖలతోను షేక్ అబ్దుల్లా కలుసుకొని మాట్లాడారు.

మీర్జా అఫ్జల్‌బేగ్ కూడా అధ్యక్షునితో మాట్లాడినట్లున్నారు.

అయూబ్‌ఖానుకు తోడుగా విదేశాంగ మంత్రి భుట్టో, విదేశాంగశాఖ కార్యదర్శి ఉన్నారు.

బోర్నియో నుండి సైనికుల ఉపసంహరణకు షరతులు

ఇండోనేషియా ఉన్నతాధికారి వివరణ

జకార్తా, మే 25

మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ దేశాల పర్యవేక్షణలో రహస్యంగా జరగనున్న సమావేశానికి ముందే బోర్నియోనుండి ఇండోనేషియా తన సైనికులను ఉపసంహరించుకుంటుందని వచ్చిన వార్తలను ఇండోనేషియా ఉన్నతాధికారి నేడు ఖండించారు.

సంధానాలు ప్రారంభమయిన తరువాత వారం వారీగా సైనికులను ఉపసంహరించుకోటానికి మాత్రమే ఇండోనేషియా అంగీకరించినదని ఆయన అన్నాడు.

శిఖరాగ్ర సమావేశం సాధించే అభివృద్ధినిబట్టి తన సైనికుల అతడ దగ్గిన్ని ఉపసంహరించుకోవటం జరుగుతుందనే ఖచ్చితమైన మరకు కూడా ఉందని ఆయన తెలియచేశారు.

గెరిల్లా దళాలలో 75 శాతం ఉపసంహరించుకోటానికి ఇండోనేషియా అంగీకరించినట్లు, సంభాషణల తీరును బట్టి మిగతా సైనికుల ఉపసంహరణ జరపటానికి అదేశం పిర్రంగా ఉన్నట్లు. ఇక్కడ విశ్వసనీయ వర్గాలు తెలియ చేస్తున్నాయి.

జూన్ 5న ఉపసంహరణ?

మనిలా, మే 25

జూన్ 5 వ తేదీన ఫిలిప్పీన్స్, ఇండోనేషియా, మలేషియా విదేశాంగ మంత్రుల సమావేశం ప్రారంభమయినపుడు బోర్నియో నుండి తన సైనికులను ఇండోనేషియా ఉపసంహరించుకుంటుందని ఇక్కడ విదేశాంగ కార్యాలయం తెలియ చేసింది.

ఫిలిప్పీన్స్ తాత్కాలిక విదేశాంగ మంత్రి జేకో నేడు ఎత్తికాగోస్థిలో ప్రసంగిస్తూ, ఈ నిర్ణయాన్ని ఫిలిప్పీన్స్ ప్రత్యేక రాయబారి సాల్వాడార్‌లోపెజ్ విదేశాంగ కార్యాలయానికి అందజేశారని తెలియచేశారు.

మైసూరులో చంద్రంపల్లి ఆనక

"ACCOUNT TEST: ANDHRA-PRADESH" Questions/Answers and Excellent Summaries Available for subordinate Offices Parts I, II. Executive Officers & P. W. D. for Copies Apply ACCOUNT TEST INSTITUTE-MADRAS-8."

కాశ్మీర్ సమస్యపై జనసంఘం తీర్మానం

న్యూఢిల్లీ, మే 25

కాశ్మీర్ విషయంలో భారత ప్రభుత్వ

రాష్ట్రంలో శాంతి నెలకొనేందుకు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడి ఉంటుందని మన ప్రధానమంత్రి ఎదురుచూడటంతో రెండోసారి మరలా విశ్రాంతి పొందకమానను!

నేడే చూడండి! 6 వ వారం

శ్రీనివాస - విజయవాడ
శ్రీకృష్ణా - రాజమండ్రి

3 వ వారం

న్యూఎంపైర్ - నెల్లూరు

కోహినూర్

ఎహెడా, బిట్టాబిన్, లలితాపవార్
సంగీతం: హేమంత్‌కుమార్
దర్శకత్వం: బిరేన్‌నాగ్
త్వరలో:
పూర్ణా - వైజాగ్
పూర్ణా ప్రొడక్షన్స్ రిలీజ్

Suvarna

అరుగుదల నివారించే ప్రత్యేకమైన రబ్బరు మిశ్రమంతో తయారు చేయబడినది మేన్స్‌ఫీల్డ్‌మల్టీ మైలర్ కాగా ఇది చాలా ఎక్కువ మైళ్లు ప్రయాణం చేయగలదు.
చిట్టంగా వున్నదాని పోల్చి చూడండి! ఇది టైర్ దృఢతర శక్తిని, వేడి ఎక్కకుండా వుండడాన్ని సూచిస్తుంది.
ఎక్కువ బరువులో వేడి ఎక్కకుండా ఎక్కువ దూరం ప్రయాణం చేయడమేగాక, మళ్లీ మళ్లీ రీట్రెడ్ చేసినా అకాలాన్ని గాని దృఢతర శక్తినిగాని కోల్పోనని టైర్, మల్టీ మైలర్‌నే అడగండి.
గట్టి ట్రెడ్, అదనపు శక్తికి సైలాన్ కార్డ్ బాడీ కలిగి వున్న హై-జార్‌కూడా కలదు.

మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
పెద్ద ఉత్పత్తికో 50 ఏళ్ల అనుభవము కలిగివుండి అమెరికాలోగల మేన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ సహకారంతోనడుస్తున్న సంస్థ.

MRF

ఎక్కువ రీట్రెడ్‌లు చేయడానికి
మేన్స్‌ఫీల్డ్

BJ-MRF-12 TG

సోవియట్ చేమన పొగాకు కొనుగోలు

భారత విదేశీవర్తకంపైకలిగించే సత్ ప్రభావం

సోవియట్ యూనియన్ మన దేశంనుండి ఈ యేడు 30 వేల టన్నుల పొగాకును ఖరీదు చేయడానికి నిర్ణయించింది. మన పత్రిక లన్నీ ఈ విషయాన్ని యెంతో ప్రముఖంగా ప్రచురించాయి.

సోవియట్ యూనియన్ మన దేశంనుండి యింత భారీ యెత్తున సరుకు కొనడంవల్ల, మన వర్తకంపై, మన పొగాకు పంటపై, పరిశ్రమపై ఎలాంటి ప్రభావం కల్గుతుంది? ఎలాంటి ప్రోత్సాహం లభిస్తుంది? ప్రతిఒక్కరికీ ఆసక్తికల్గించే విషయమిది.

మన దేశీయ ఎగుమతుల్లో, జాతీయ ఆర్థిక వ్యవస్థలో పొగాకుకు చాలా ప్రధానమైన స్థానంవుంది. ఈ సరుకు ఎగుమతివల్ల మనకు విదేశీమారక ద్రవ్యం పెద్దమొత్తంలో లభ్యమౌతుంది. మన దేశంనుండి ఎగుమతి చేయబడే ప్రధానమైనపదిసరుకుల్లో యిదిఒకటి.

అంతేకాదు, దాని పై ప్రభుత్వానికి పెద్ద ఆదాయంవస్తున్నది. ఈసంవత్సరాల 1962-63లో ప్రభుత్వానికి 74 కోట్ల రూపాయల రెవెన్యూ వచ్చింది. ఆసతిశాలంలోనే ఈ మొత్తం వందకోట్లకు పెరగవచ్చు. అంతేగాకుండా వేలాది కుటుంబాలు యీ పరిశ్రమపై జీవిస్తున్నవి. మన రాష్ట్రంలోని గుంటూరు, పశ్చిమ గోదావరి, జిల్లాల్లో అనేకవేల కుటుంబాలకిది జీవనాధారం.

గత నలభై సంవత్సరాల కాలంలో మన దేశంనుండి ఈ సరుకు దిగుమతి క్రమేణా అభివృద్ధిచెందుతూ వచ్చింది. పొగాకు ఎగుమతి చేసే ప్రమంద దేశాలలో నాల్గవస్థానం ఈనాడు మనదే.

అయితే, దురదృష్టవశాత్తు ఈ పంట మన వ్యవస్థను ఒక కొరకరాని కొయ్యగా తయారైంది. తరచు దరల మందగింపు ఫలితంగా సంక్షోభం ఏర్పడుతూవుంది. ఫలితంగా వేలాది ప్రజలకు కట్ట కట్ట సంభవిస్తున్నది.

1950వ సంవత్సరంప్రాంతంలో మనదేశం నుండి ఏటా 13-15 కోట్ల రూపాయల ఖరీదు చేసే, 40-50 వేల టన్నుల సరుకు ఎగుమతి అవుతూవుండేది. మనమీదిక్కునుండి బైటపడ లేమనిపించింది. అయితే 1962 లో సోవియట్ రంగంలోకి ప్రవేశించింది.

1946 నుండి సోవియట్ యూనియన్ మన దేశంనుండి సరుకు ఖరీదు చేస్తూనే వుంది. 1960 లో 4100, 1961 లో 5100 టన్నుల సరుకు ఖరీదుచేసింది. 1962వ సంవత్సరంలో ఒక్కసారిగా 13,070 టన్నులు ఖరీదు చేసింది తద్వారా మన దేశానికివచ్చే ఆదాయం ఒక్క ఊపుతో 63-64 లక్షల రూపాయలనుండి 382 లక్షల రూపాయలకు పెరిగింది. తిరిగి 1963 లో 4 కోట్ల 90 లక్షల రూపాయల ఖరీదంత సరుకు ఖరీదు చేసింది. ఈవారు మన మొత్తం పంటలో 30శాతాన్ని ఒక్కసోవియట్ యూనియనే ఖరీదుచేస్తూ వుంది.

వర్తమాన సంవత్సరంలో ఆ దేశం మన వద్ద 80,000 టన్నుల సరుకు ఖరీదు చేయతలపెట్టింది. గత నలభై సంవత్సరాల పొగాకు పంట చరిత్రలోనే యిది అపూర్వ విషయం. 1961 వ సంవత్సరంలో బ్రిటన్ మన దేశంనుండి 25 వేల టన్నుల సరుకు కొన్నది. ఆ తదనంతర వరుసగా ఆ దేశానికి ఎగుమతిస్థాయిపడిపోతూవచ్చింది.

సోవియట్ యూనియన్ మనదేశం నుండి యింత పెద్ద మొత్తం సరుకు ఖరీదు చేయడంలో మరో ప్రాముఖ్యం కూడా వుంది. ఈ సంవత్సరం అన్ని దేశాలలోనూ పొగాకు పంట చాలా హెచ్చుగావుంది. కాబట్టి అన్ని దేశాలూ మార్కెట్‌కోసం నానా ఆవస్థలు పడుతున్నాయి.

మన ఉభయ దేశాలమధ్య జరిగే వర్తకంలో ఈ సరుకునాటా క్రమేణా పెరుగుతూ వుంది. ఇందువల్ల మన సరుకు ఎగుమతికి అత్యంగా బ్రిటిష్ మార్కెట్‌పైన ఆధారపడాల్సిన దుస్థితి తొలగిపోయింది: సోవియట్ యూనియన్ రంగంలోకి ప్రవేశించిన ఫలితంగా మన పంటకు గిట్టుబాటయ్యే ధర రాబట్టుకోవటానికి కూడా అవకాశం ఏర్పడింది.

సోవియట్ యూనియన్ ఉదారంగా కల్పించిన యీ అవకాశాన్ని మన దేశం సద్వినియోగం చేసుకోవాలి.

అయితే యీ వర్తక మంతా సాఫీగానూ, సజావుగానూ, జరిగిపోతున్నదని భావించరాదు. కొన్ని సాధకబాధకాలు లేకపోలేదు వాటి విషయంలో మనఉభయ దేశాల మధ్య సద్భావంతో జరగాలి.

మనదేశంలో పొగాకు పంటలో సగభాగం మేలురకానికి చెందినది. అయితే, యీ సంవత్సరం సోవియట్‌యూనియన్ మనవద్ద ఖరీదు చేయతలపెట్టిన సరుకులో 18శాతం మాత్రమే ఈతరగతికి చెందిన సరుకు. తమ దేశానికి ప్రధాన ఎగుమతిసాధనగావుంటున్న మనదేశంలో పంటపరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వారు తమ ఆర్డర్లలో తగు సర్దుబాటు చేసుకోవడానికి సమ్మతించగలరనే ఆశిద్దాము.

అంతేగాకుండా వారిదేశంలో ఏ లాంటి పొగాకుకు హెచ్చు డిమాండ్ ఉంటున్నదో గూడా వారెప్పటికప్పుడు మనకు తెలియజేయడం మంచిది. అందువల్ల ఉభయులకూ అనేక యిబ్బందులు తప్పుతాయి.

ఇలాంటివే వివిధ రకాలకు సంబంధించిన మరికొన్ని సమస్యలు గూడావున్నవి.

అంతేగాకుండా, ఏ సంవత్సరాని కాసంవత్సరం ఎగుమతి కోటా నిర్ణయించుకొనే బదులు, వారి ప్రణాళికల వద్దతిలో 5 సంవత్సరాలకో 7 సంవత్సరాల వ్యవధికో ఒకేసారి కాంట్రాక్టులు కుదుర్చుకోవడంగూడా సబబుగా వుంటుంది.

ఇట్టి విధ్యలను మనం పూనుకోవడం అవసరం.

రేడియో

గురువారం, మే 28
శక 1886 జ్యేష్ఠ 7

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-40 అం. వా. 6-45 లీలాలుకుని కృష్ణకర్ణామృతం; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 సంకీర్తనం; 7-30 లలిత సంగీతం; 7-45 సంగీత శకలం; 8-00 అం. వా: 8-15 విజయవాడ వలె; 8-30 విజయవాడ వలె; 9-00 వాతావరణ సూచన, సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు: ఏది నిజం - కవానిక; 1-00 స్త్రీలకు - ఉద్యా; 1-30 లలితసంగీతం; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హై. బి. వలె; 2-10 ఉ. వా; 2-30 సమాప్తి.

6-00 స్థానికప్రకటనలు; 6-05 ప్రాం.వా; 6-15 ప్రస్తుతాంశం; 6-20 ఉద్యానో కార్యక్రమం; 7-00 తె. వా; 7-15 మరాఠీ శ్రోతలకు; 7-30 హై. బి. వలె; 7-45 రాగం, తానం, పల్లవి - మ. రిలే; 8-30 రేడియో న్యూస్ రీల్ - ఫి. రిలే; 8-40 విరాడు సంగీతము; 8-45 క్లారినెట్; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 చర్చ - ఫి. రిలే; 10-00 నిశార్; 10-30 అం. వా; 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం; కార్యక్రమ వివరణ; 6-40 అం. వా; 6-45 వి. రిలే; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 సంకీర్తనం; 7-30 లలిత సంగీతం; 7-45 సంగీత శకలం; 8-00 అం. వా: 8-15 విజయవాడ వలె; 8-30 విజయవాడ వలె; 9-00 వాతావరణ సూచన, సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు: ఏది నిజం - కవానిక; 1-00 స్త్రీలకు - ఉద్యా; 1-30 లలితసంగీతం; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హై. బి. వలె; 2-10 ఉ. వా; 2-30 సమాప్తి.

6-00 స్థానికప్రకటనలు; 6-05 ప్రాం.వా; 6-15 ప్రస్తుతాంశం; 6-20 ఉద్యానో కార్యక్రమం; 7-00 తె. వా; 7-15 మరాఠీ శ్రోతలకు; 7-30 హై. బి. వలె; 7-45 రాగం, తానం, పల్లవి - మ. రిలే; 8-30 రేడియో న్యూస్ రీల్ - ఫి. రిలే; 8-40 విరాడు సంగీతము; 8-45 క్లారినెట్; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 చర్చ - ఫి. రిలే; 10-00 నిశార్; 10-30 అం. వా; 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

కడప

252.1 మీ (1190 కిలోహెర్జ్)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్జ్)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

33.42 మీ (3355 కిలోహెర్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై.ఎ.వలె; 7-45 సమాప్తి

49.02 మీ (6120 కిలోహెర్జ్.)

8-00 హై. ఎ. వలె; 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె; 1-00 వాగీశ్వరీ నారాయణ్; 1-30 హై. ఎ. వలె; 2-00 వాతావరణ సూచన - వాగీశ్వరీ నారాయణ్; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 రాష్ట్రీయ వికాసవేదిక-గాంధీ; 7-45 హై. ఎ. వలె; 8-45 ఈ మాసపుపాట; 8-50 విరాడు సంగీతం; 8-55 హై. ఎ. వలె; 9-15 ఆంగ్లమున; 9-25 విరాడు సంగీతం; 9-30 హై. ఎ. వలె; 10-35 వాతావరణ సూచన, సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోహెర్జ్)
60.98 మీ (4920 కిలోహెర్జ్)

ఉదయం: 6-40 అం. వా; 6-45 మంగళ గానం; 7-00 తె. వా; 7-15 సంగీతమంజరి; 7-30 వయొలిన్; 8-00 అం. వా; 8-15 సమాప్తి.

211.3 మీ 1420 కిలోహెర్జ్
41.90 మీ. 7160 కిలోహెర్జ్

మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమం; 12-30 సమాప్తి.

1-00 మి. రంగనాయకి; 1-30 అం. వా; 1-40 గీతమంజరి; 1-50 తె. వా. 2-00 ప్రసారం సమాప్తి.

211.3 మీ (1420 కిలోహెర్జ్)
60.98 మీ (4920 కిలోహెర్జ్)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా. 6-05 సం. ఎ. వలె; 6-20 వాతావరణసూచన, స్థానికప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ (అమరం); 6-35 వయొలిన్; 7-00 తె. వా; 7-15 వీణ; గోటువాద్యం - నిలయ విద్వాంసులు; 7-30 పి. సాంబా రావేందర్; 7-45 రాం. తాం. పల్లవి; 8-30 శ్రోతలు కోరిన పాటలు; 8-[illegible] ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 [illegible]; 9-30 చర్చ - ఫి. రిలే; 10-30 అం. వా; 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

కొండేపూడి శ్రీనివాసరావు శ్రీ కాట్రగడ్డ గంగయ్య

గుంటూరు యాదవ హైస్కూలులో టీచర్ల తొలగింపు

తిరిగి తీసుకోవాలని అభ్యర్థన

గుంటూరు, మే 21

గుంటూరు నిటీ టీచర్స్ గిల్డు కార్యవర్గ సమావేశం నిన్న ఎల్. ఎమ్. పి. స్కూలులో శ్రీ ఎమ్. రామచంద్రారెడ్డి అధ్యక్షతను సమావేశమై దిగువ తీర్మానం చేశారు:

పాత గుంటూరులోని యాదవ హైస్కూలులో పనిచేస్తున్న శ్రీ సి. సుబ్రహ్మణ్యం బి. ఇ. డి. అసిస్టెంటును, సెకండరీ గ్రేడ్ అసిస్టెంటు శ్రీ బి. ఆదినారాయణ గార్లను స్కూలు కార్యదర్శి అక్రమంగాను, అన్యాయంగాను తొలగించినందుకు ఆందోళన వెలిబుచ్చుతూ సమావేశం వారు తీర్మానించారు. ఈ తొలగింపు ఉత్తర్వులను రద్దుచేసి కొని ఈ ఉపాధ్యాయులను తిరిగి స్కూలులో చేర్చుకోవలసిందిగా కోరారు. విద్యాధికారులు ఈ విషయంలో జోక్యం కల్గించుకొని పైన తొలగించబడిన ఉపాధ్యాయులను వెనువెంటనే తిరిగి తీసుకోవలసిందిగా కోరారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి పరిశీలన

న్యూఢిల్లీ, మే 25

వెనుకబడినప్రాంతాల అభివృద్ధికి, అవకాశాలను పరిశీలించడం నిమిత్తం కొన్ని వెనుకబడిన ప్రాంతాలను పరిశీలన జరుపుతున్నారు.

అండమాన్, నికోబార్ దీవులు, ఒరిస్సాలోని బోలాంగిర్, కలహాండీ జిల్లాలు, దండకారణ్యం ప్రాంతంలో భాగంగా ఏర్పాటుచేసే బస్తర్, కోరాపుట్ ప్రాంతాలు, మధ్యప్రదేశ్‌లోని దేవ, జాబ్వా, సిద్ధి, షడ్డోల్‌సార్‌గుజా జిల్లాలు, రాజస్థాన్‌లోని మొరెనా, బిండ్‌కోట, అవాయ్ మధోపూర్ ప్రాంతాలు ఈ పరిశీలనకు ఎన్నికచేసిన వాటిలో వున్నాయి.

మైసూరు రాష్ట్రంలోని షిమోగాకు చెందిన మల్నాడు ప్రాంతం, చిక్‌మగలూరు, హాస్సన్ జిల్లాలలోకూడా ఈ పరిశీలన జరుగుతుంది.

అస్సాం కొండలు, నేఫా, మిజోకొండలు, మనిపూర్, నాగభూమి ప్రాంతాల అభివృద్ధికి ఒక ప్రత్యేక పథకం రూపొందించ నిశ్చయించారు.

ఈ ఎన్నిక చేసిన ప్రాంతాలను సమగ్రంగా పరిశీలన జరిపినమీదట ఆ ప్రాంతాలలో చేపట్టదగు అభివృద్ధి కార్యక్రమాలను గురించి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతిస్తారు.

రైల్వేరిజర్వేషన్ బ్లాక్ మార్కెటు

నిరోధకచర్యల గురించి కేంద్ర ఉపమంత్రి వివరణ

మద్రాసు, మే 25

రైల్వే దర్యాప్తు శాఖ రూపొందించిన అనేక చర్యలద్వారా రైల్వే రిజర్వేషన్లలో జరిగే బ్లాక్ మార్కెటును సమర్థవంతంగా నిర్మూలించవచ్చునని రైల్వే ఉపమంత్రి శ్రీ యస్. వి. రామస్వామి నేడిక్కడ పత్రికా విలేఖరులతో చెప్పాడు.

ఈ రిజర్వేషన్లు వాస్తవమైనవో కావో తెలుసు కొనడానికి సమగ్రమైన తనిఖీ, ప్రతి ఒక్క వ్యక్తి రిజర్వు చేసే టిక్కెట్లను నాలుగింటికి మాత్రమే పరిమితంచేయడం మున్నగు చర్యలు ఈ కార్యక్రమంలో ఉన్నాయని తెలిపారు.

నాలుగు టిక్కెట్లకుపైగా రిజర్వుచేయడానికి అయావ్యక్తుల పూర్తివివరాలను రాతమూలకంగా తెలియజేయవలసి వుంటుందని కూడా చెప్పాడు.

ఈ చర్యలను ఢిల్లీలో ప్రవేశపెట్టడం జరిగిందని పార్లమెంటు చట్టంచేసిన తరువాత ఇతర ప్రాంతాలలో కూడా అమలు జరుపుతామని ఆయన చెప్పాడు.

బర్మాలో చలామణి కాని నోట్ల సేకరణ

పూర్తిఅయినట్లు ప్రకటన

రంగూన్, మే 25

బర్మాలో చలామణిలోనుండి తీసివేసిన సూడుక్యాత్‌ల, యాభై క్యాత్‌ల కరెన్సీ నోట్ల సేకరణ నిన్న సాయంత్రంతో పూర్తిఅయ్యింది.

సేకరించిన నోట్ల విలువ యాభై కోట్ల క్యాత్‌లు ఉంటుందని నేటి ఉదయం ప్రకటించారు. (ఒకక్యాత్ బర్మా నాణెం ఒక రూపాయలో సమానం)

వీలైనంత తొందరలో తమవద్దనున్న చెలామణికి పనికిరాని నోట్ల వివరాలను తెలియజేసినవారికి చెల్లుబడి అయ్యేనోట్లు యివ్వటానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.

మొదటి రెండు రోజులు తమవద్ద ఉన్న నోట్లవివరాలుతెలియజేసినవారికి అయిదువందల క్యాత్‌లు చెల్లించారు. తరువాత దానిని రెండువందల క్యాత్‌లకు తగ్గించారు.

రసీదులు యిచ్చే అధికారులకు ప్రజలు తమవద్ద ఉన్న నోట్లవివరాలు తెలియజేయాలి. చెల్లుబడి అయ్యే నోట్లు రానివారికి త్వరలోనే యివ్వబడునని అధికారులు తెలియజేశారు.

కృశ్చేవ్‌పై అల్బేనియా అధ్యక్షుని నింద

తిరానా, మే 25

సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌ను "ద్రోహి" యని నిందిస్తూ అల్బేనియా రాజ్యాధ్యక్షుడు శ్రీ హక్షిలెషీ సోవియట్ విదేశాంగ విధానాన్ని తీవ్రంగా విమర్శించారు.

అల్బేనియా జాతీయ విముక్తి 20 వ సాంవత్సరికోత్సవ మహాసభలో ప్రసంగిస్తూ ఆ విమర్శ చేశారని అల్బేనియ వార్తాసంస్థ ప్రకటించింది.

20 వ శతాబ్దారంభం నాటి సోషలిస్టు ఎక్స్‌ట్రా బెర్నిస్టీన్, స్టాలిన్‌కు ప్రత్యర్థి అయిన లియాన్ ట్రాట్స్కీలతో కృశ్చేవ్‌ను పోలుస్తూ "అద్రోహులు, విశ్వాస ఘాతకులు చరిత్రలో నామరూపాలు లేకుండా అంతరించి పోయారు" అనీ, "కృశ్చేవ్ వంటి నూతన ద్రోహులకు కూడా అదేగతి పట్టుతుందనడంలో సందేహం లేద"నీ అన్నాడు.

కృశ్చేవ్ నాయకత్వాన పని చేస్తున్న ముఠా మార్క్సిజమ్ - లెనినిజానికి ద్రోహం తలపెట్టింది స్టాలిన్ హయాములో సోవియటు, అల్బేనియను సైన్యాలు హిట్లరు సైన్యాలతో జరిపిన సంయుక్త పోరాటంలో దృఢపడిన సోవియటు-అల్బేనియా మైత్రి విధ్వంసం చేయడానికై ప్రయత్నించాడు." అని శ్రీ లెషీ అన్నాడు.

పాక్ దుష్ప్రచారంపై శ్రీ త్యాగి ఖండన

కాందిశీకుల విషయమై

కలకత్తా, మే 25

నాలుగు లక్షల భారతీయ మైనారిటీలు పాకిస్తాన్ శరణుకోరారని పాకిస్తాన్ ప్రభుత్వం చెప్పిన విషయం పూర్తిగా పొలపాటని కేంద్ర పునరావాసశాఖామంత్రి శ్రీ మహావీర్‌త్యాగి చెప్పాడు.

శ్రీ త్యాగి నేడిక్కడ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ "అది చేవలం పాకిస్తాన్ ప్రచారం" అని అన్నాడు.

చట్టవిరుద్ధంగా భారతదేశంలో ప్రవేశించిన వారిని మాత్రమే తాము వెనుకకు పంపుతామని అదికూడా వారు పెంచి చెపుతున్నారని వాత న్నాడు.

బాల్ పెన్‌లకు
ప్లాస్టిక్ రీఫిల్స్
గ్రోసు 1 రు. 18/-
సంప్రతించండి:
కాంబే తేడర్సు
48/50 పోవట్‌వాడి, కల్బాదేవి,
బొంబాయి - 2.
మరియు, దిగువనవాటికి సోల్‌డిస్ట్రిబ్యూటర్లు
"లైన్-టైమ్ & బెంచ్‌స్ పాంటెన్ పెన్స్"

శుభవార్త! లారీ, బస్సు మరియు చిన్నకార్ల యజమానులకు
మీ అన్నిరకముల కార్లు రిపేరు చేయుటకొరకే. అన్నిరకముల పరికరములతో మా వర్క్‌షాపు ప్రారంభించితిమని తెలియజేయుటకు సంతసించుచున్నాము.
త్వరగా ప్రత్యేకమైన అధునాతన పరికరములతో, గొప్ప అనుభవం కల్గిన, నుశిక్షితులైన పనివారలతో చేయుటయే మా ప్రత్యేకత.
దయచేసి ఒకసారి పరీక్షించండి
బి. శేషగిరిరావు అండ్ సన్స్.
బోను: టాటా పెట్రోలియమ్ వెంట్ డీలర్స్-పెట్రోల్ స్టేషన్ గ్రూప్;
570 & 2481 బందరురోడ్. విజయవాడ-2 TAMERBENZ

ఉబ్బసము (ఆస్తమా)నకు బ్రతికియున్న చేపతో !!!
ఈ దిగువచోట్ల ది 7-6-64 నుండి 30-6-64 వరకు ఔషధ మొనంగబడును. 42 సం॥ల నుండి ప్రఖ్యాతి పొందుచూ అనేకులచే యోగ్యతా పత్రములందుకొంటున్న దివ్యౌషధం. సత్యం 3 రోజులు మాత్రమే. ఒక్కొక్కరికి రు. 10/- లు.
హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, గుంటూరు, బందరు, గుడివాడ, విజయవాడ ఏలూరు, కాకినాడ, తణుకు, భీమవరం, నర్సాపురం, రాజోలు, రాజమండ్రి, రామచంద్రపురం, కాకినాడ, విశాఖ, పార్వతీపురం, బరంపురం.
ఎరుపు, తెలుపు, కుసుమ మొదలగు స్త్రీల సమస్త ఋతు దోషములకు పరిణామశూల (కడుపునొప్పులు) లకు ప్రత్యేక చికిత్స చేయబడును.
వివరములకు: డాక్టరు కె. వి. నందం. (రిజిస్టర్డు)
ఆస్తమా స్పెషలిస్టు.
రామవాపురం (పోస్టు) నందిగామ తాలూకా, కృష్ణాజిల్లా.

ఆంధ్రప్రదేశ్‌లో
సంయుక్త 272 వవారం
బాబూమూవీస్
మాగామనసులు
నిర్మాత సి.సుందరం. దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు. శ్రీశివిఎస్ విడుదల
16 కేంద్రాలలో × 17 వ వారం

విజయవాడ	మారుతి	రాజమండ్రి	స్వామి	భీమవరం	వెంకం	సికింద్రాబాద్	అందలి
గుంటూరు	సరస్వతి	కాకినాడ	వెంకటేశ్వర	అమలాపురం	కమలేశ్వర	వరంగల్	రామా
నెల్లూరు	కనకమహల్	తెనాలి	సత్యనారాయణ	తిరుపతి	ప్రతాప్	చీరాల	భవాని
విశాఖపట్నం	రామకృష్ణ	మచిలీపట్నం	మినర్వా	హైదరాబాద్	వసంత్	విజయనగరం	కృష్ణ

సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు) ఏటుకూరు బలరామమూర్తి తుమ్మల వెంకటరత్నం. విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు. స్వకీయ ఆస్తి ప్రింటర్స్ విజయవాడలో.